TGTEL/26/A2635

వార్త

వాస్తవాలు పలుకు DD9

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 03 | సంచిక: 113 | 05-08-2026 | శనివారం | పేజీలు: 08 | వెల: 3/-



ఈఓఎస్-05 ప్రయోగంపై మోదీ ప్రశంసలు


- ఇస్రో చరిత్రాత్మక విజయంపై ప్రధాని అభినందనలు
- జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతం కావడం గర్వకారణమని వెల్లడి
- భారత అంతరిక్ష సాంకేతిక సామర్థ్యానికి మరో నిదర్శనమన్న మోదీ
- ఈఓఎస్-05ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఉపగ్రహం
- తెల్లవారుజామున 2.55 గంటలకు షార్ నుంచి ప్రయోగం

జంపన్నవాగును కొల్లగొడుతున్న ఇసుక దందా..!



డేటా, ఏఐ రంగాలదే భవిష్యత్

- డేటా, ఏఐ, కంటెంట్ రంగాల్లో అపార అవకాశాలు
- టెక్నాలజీ ప్రపంచాన్ని రెండు దశాబ్దాలుగా దగ్గరగా చూశా
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కంటెంట్ వినియోగం
- డేటా నిల్వ, నిర్వహణలో కాన్‌స్టర్‌దే కీలక పాత్ర
- టైర్-2, టైర్-3 నగరాలపై కాన్‌స్టర్ ఫోకస్ అభినందనీయం



కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానివ్వం..

- వెయ్యి రోజులుగా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- తీవ్ర అంతర్గత సంక్షోభంలో కాంగ్రెస్ ప్రభుత్వం
- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవాలి
- కొండా సురేఖ, సుస్మిత వ్యాఖ్యలపై జగదీశ్‌రెడ్డి ఫైర్
- రేవంత్‌రెడ్డిని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- సురేఖ తమకు టచ్‌లో లేరన్న జగదీశ్‌రెడ్డి





కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరం

- కొండా సురేఖ తొలగింపు నిర్ణయం బాధాకరమన్న టీపీసీసీ చీఫ్
- అయితే పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని స్పష్టీకరణ
- హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరిక
- పార్టీలోనే కొనసాగితే సురేఖకు అవకాశాలు ఉంటాయని సూచన
- సీఎం రేవంత్ రెడ్డి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయరని స్పష్టీకరణ



సీఎం కావాలనుకుంటున్నా..

- ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను బహిరంగంగా వెల్లడించిన కవిత
- సీఎం పదవి కేవలం అధికార హోదా కాదని వ్యాఖ్య
- ముఖ్యమంత్రి పదవికి గౌరవం, హుందాతనం ఎంతో ముఖ్యమని వెల్లడి
- రేవంత్‌రెడ్డి పాలనపై కవిత తీవ్ర విమర్శలు
- 'తుగ్లక్ చర్యలు' అనాల్సిన అవసరం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు
- 'రేవంత్‌రెడ్డిలా ఉన్నావ్' అంటే చాలని వ్యాఖ్య
- హరీశ్‌రావు భార్యపై పోటీకి సిద్ధమంటూ సవాల్
- గతంలో హరీశ్‌రావుపై పోటీ చేస్తానన్న మాటను గుర్తుచేసిన కవిత
- తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొంటానని స్పష్టీకరణ
- అవసరమైతే హరీశ్‌రావు భార్యను రాజకీయాల్లోకి తీసుకురావాలని వ్యాఖ్య

హైదరాబాద్, (డీడీ9 వార్త):

తెలంగాణ రాజకీయాల్లో తన రాజకీయ లక్ష్యాలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు. సీఎం పదవి కేవలం అధికార హోదా కాదని, ఆ పదవికి గౌరవం, హుందాతనం ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పదవిని చేపట్టే వ్యక్తి ఆ హోదాకు తగిన గౌరవాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై కవిత తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రభుత్వ నిర్ణయాలు, పాలన మిగతా 2 లో..

మూడు బెర్తులు.. ఆరుగురి మధ్య పోటీ

- కొండా సురేఖ ఉద్వాసనతో మంత్రివర్గంలో మరో ఖాళీ
- ఇప్పటికే రెండు పదవులు ఖాళీగా ఉన్న పరిస్థితి
- ఆశావహులుగా పలువురు సీనియర్ ఎమ్మెల్యేల పేర్లు
- సామాజిక సమీకరణాలపై అధిష్ఠానం దృష్టి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రాతినిధ్యంపై కసరత్తు
- రెడ్డి వర్గానికి మరో అవకాశం దక్కేనా?
- రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇస్తారా?
- రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చిన హామీ అమలవుతుందా?
- ఎస్టీ కోటాలో ఇద్దరి మధ్య ఆసక్తికర పోటీ
- హోంశాఖతోపాటు శాఖల మార్పుపైనా ఉత్కంఠ



సిద్దిపేట, (డీడీ9 వార్త):

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ చర్చ మొదలైంది. ఇప్పటికే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. తాజాగా కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడంతో మరో బెర్తు ఖాళీ అయ్యింది. దీంతో మొత్తం మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మూడు స్థానాల కోసం కాంగ్రెస్‌లో పలువురు ఆశావహుల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఆది శ్రీనివాస్, రాములు నాయక్, రాంచంద్ర నాయక్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు మహేశ్‌కుమార్‌గౌడ్ పేరు కూడా మిగతా 2 లో..

కొండా సురేఖ సరే మరి పొంగులేటి సంగతేంటి?

- పొంగులేటిపై హరీశ్‌రావు సెటైర్లు
- 22-ఏ భూములపై ప్రభుత్వం బొంకుతోంది
- కొండా సురేఖపై చర్యలు.. పొంగులేటిపై ఎందుకు కాదు?
- పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపణ
- రేవంత్–పొంగులేటి మధ్య ఏం పాత్తు?
- పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలి
- కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన
- సిర్పూర్‌లో ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు




9 రోజుల చీకటి.. ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు

- నేపాల్ జలవిద్యుత్ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల రక్షణ
- సంజయ్ సహ్, కబీర్ మహార్జన్‌లను సురక్షితంగా బయటకు తీసిన సైన్యం
- 170 మీటర్ల లోతులో తొమ్మిది రోజుల పాటు నిరీక్షణ
- వరదలు, బురదతో పూర్తిగా మూసుకుపోయిన సొరంగం
- గాలిలోని ఖాళీలే ప్రాణాలు నిలబెట్టినట్లు అంచనా
- ఇతరులను కాపాడే క్రమంలో చిక్కుకున్న సంజయ్
- తొమ్మిది రోజులూ హరే కృష్ణ మహామంత్రం జపించిన సంజయ్
- సొరంగంలో నుంచి శబ్దాలు వినిపించడంతో పెరిగిన ఆశలు
- ఇద్దరి రక్షణతో మిగిలిన వారి కుటుంబాల్లో కొత్త ఆశ
- వందలాది మంది కోసం కొనసాగుతున్న సహాయక చర్యలు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

నేపాల్‌లో ఘోర వరదల తర్వాత తొమ్మిది రోజులుగా సొరంగంలో చిక్కుకున్న ఇద్దరు కార్మికులను సైన్యం సజీవంగా బయటకు తీసింది. త్రిశూలీ నదిపై ఉన్న అప్పర్ త్రిశూలీ3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న యాంత్రిక ఫోర్‌మన్ సంజయ్ సహ్, మెకానికల్ సూపర్‌వైజర్ కబీర్ మహార్జన్‌లను శుక్రవారం రక్షించారు. సుమారు 170 మీటర్ల లోపల చిక్కుకున్న వీరిద్దరూ తొమ్మిది రోజుల పాటు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా గడిపారు. సొరంగం నుంచి శబ్దాలు వినిపించడంతో రక్షణ బృందాలు మరింత వేగంగా సహాయక చర్యలు చేపట్టాయి. చివరకు ఇద్దరినీ ప్రాణాలతో బయటకు మిగతా 2లో..



ఇటలీ ప్రధానిగా మెలోనీ అరుదైన రికార్డు


- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ప్రధాని
- 1,413 రోజులు నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన మెలోనీ
- 2022లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మెలోనీ
- రాజకీయ సంక్షోభాలు లేకుండా కొనసాగుతున్న ప్రభుత్వం
- ఇటలీ రాజకీయ చరిత్రలో అరుదైన ఘనత
- గత 80 ఏళ్లలో ఇటలీ చూసినవి 68 ప్రభుత్వాలు
- ఇటలీ ప్రభుత్వాల సగటు పదవీకాలం 14 నెలలే
- మెలోనీ నాయకత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనం
- మోదీ స్నేహితురాలైన మెలోనీకి శుభాకాంక్షలు
- భారత్-ఇటలీ సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్ష

న్యూఢిల్లీ, (డీడీ9 వార్త):

ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ అరుదైన రికార్డు నెలకొల్పారు. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం ఇటలీలో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నేతగా నిలిచారు. మెలోనీ ప్రభుత్వం 1,413 రోజుల పాటు నిరంతరాయంగా అధికారంలో కొనసాగింది. 2022లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆమె.. మిగతా 3లో..


కనీవినీ ఎరుగని రీతిలో భద్రాద్రి అభివృద్ధి

- రూ.351 కోట్లతో భద్రాద్రి ఆలయ పునఃనిర్మాణ పనులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి
- పునఃనిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి
- భక్తులు మెచ్చేలా విశాలంగా ఆలయ నిర్మాణం
- అత్యంత సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతామని వెల్లడి
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- గోదావరి తీరంలోని ఆలయాలకు ప్రత్యేక ప్రాధాన్యం



జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతం

- ఈఓఎస్-05ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- తెల్లవారుజామున 2.55 గంటలకు షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- రెండో ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్17
- సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఉపగ్రహం
- సుమారు 2,367 కిలోల బరువున్న ఈఓఎస్-05 ఉపగ్రహం
- జియోసింక్రోనస్ కక్ష్య నుంచి పనిచేయనున్న తొలి ఇమేజింగ్ ఉపగ్రహం
- దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తు నుంచి నిరంతర పరిశీలన
- వ్యవసాయం, నీటి వనరులు, విపత్తు నిర్వహణకు కీలక సేవలు
- వ్యూహాత్మక సమాచార సేకరణలోనూ ఉపగ్రహం ఉపయోగకరం
- గగన్‌యాన్ సహా మరో ఆరు ప్రయోగాలకు ఇస్రో సిద్ధం



హైదరాబాద్, (డీడీ9 వార్త):

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో కీలక విజయాన్ని నమోదు చేసింది. జీఎస్ఎల్వీఎఫ్17 వాహకనౌక ద్వారా ఈఓఎస్05 అధునాతన భూ పరిశీలన ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ రెండో ప్రయోగ వేదిక నుంచి** రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.

సుమారు 18 నిమిషాల ప్రయాణం అనంతరం జీఎస్ఎల్వీఎఫ్17.. ఈఓఎస్05 ఉపగ్రహాన్ని నిర్దేశిత సబ్‌జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (సబ్‌జీటీఓ) లోకి కచ్చితంగా ప్రవేశపెట్టింది. ఉపగ్రహం విజయవంతంగా వేరుపడినట్లు ఇస్రో ప్రకటించింది. ఇది జీఎస్ఎల్వీ వాహకనౌకకు 19వ ప్రయోగం.

2,367 కిలోల ఉపగ్రహం

ఈఓఎస్05 సుమారు 2,367 కిలోల బరువున్న అధునాతన భూ పరిశీలన ఉపగ్రహం. జియోసింక్రోనస్ కక్ష్య నుంచి పనిచేయనున్న భారత్ తొలి ప్రత్యేక ఇమేజింగ్ ఉపగ్రహంగా ఇది నిలవనుంది. సాధారణంగా తక్కువ ఎత్తులోని కక్ష్యల్లో తిరిగే భూ పరిశీలన ఉపగ్రహాలు ఒక ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించలేవు. అయితే ఈఓఎస్05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి చేర్చడం వల్ల భారత్ వైపు నిరంతరంగా పరిశీలన కొనసాగించే సామర్థ్యం లభించనుంది. భూమికి దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తులో ఉండే తుది కక్ష్యకు ఉపగ్రహాన్ని దశలవారీగా తరలించనున్నారు. ప్రస్తుతం వాహకనౌక మిగతా 2లో..

ఈఓఎస్05 ప్రయోగంపై మోదీ ప్రశంసలు

- ఇస్రో చరిత్రాత్మక విజయంపై ప్రధాని అభినందనలు
- జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతం కావడం గర్వకారణమని వెల్లడి
- భారత అంతరిక్ష సాంకేతిక సామర్థ్యానికి మరో నిదర్శనమన్న మోదీ
- ఈఓఎస్-05ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఉపగ్రహం
- తెల్లవారుజామున 2.55 గంటలకు షార్ నుంచి ప్రయోగం
- శత్రు దేశాల రహస్య సైనిక స్థావరాల గుర్తింపునకు కీలకం
- ప్రకృతి విపత్తుల అంచనాలోనూ ఉపగ్రహం సేవలు
- ఇస్రో-భారతీయ పరిశ్రమల భాగస్వామ్యాన్ని ప్రశంసించిన ప్రధాని
- అంతరిక్ష రంగంలో భారత్ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే ప్రయోగం

న్యూఢిల్లీ, (డీడీ9 వార్త):

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) మరో చరిత్రాత్మక విజయాన్ని సాధించడం పై ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. జీఎస్ఎల్వీఎఫ్17 మిషన్ విజయవం తం కావడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. భారత అంతరిక్ష రంగంలో సాంకేతిక సామర్థ్యం, ఆవిష్కరణలు, విస్తృత అవకాశాలకు ఈ ప్రయోగం మరో నిదర్శనమని ఎక్స్ వేదికగా ప్రశంసిం చారు.

జియోసింక్రోనస్ కక్ష్య నుంచి భారత్ ప్ర యోగించిన తొలి ఇమేజింగ్ శాటిలైట్ ఈఓఎస్05ను జీఎస్ఎల్వీఎఫ్17 ద్వారా విజయవంతంగా ప్రయోగించడం భారత అంతరిక్ష రంగం సాధిస్తున్న ప్రగతికి ప్రతీకగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను అభినందించారు.

ఇస్రో, భారతీయ పరిశ్రమల మధ్య పెరు గుతున్న భాగస్వామ్యం దేశ అంతరిక్ష రంగానికి మరింత బలాన్ని చేకూరుస్తోం దని ప్రధాని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా అంతరిక్ష రంగంలో భారత సామ ర్థ్యాలను మరింత విస్తరించడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుందని పేర్కొ న్నారు.

తెల్లవారుజామున ప్రయోగం

శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీఎఫ్17 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. మేఘాలను చీల్చుకుంటూ ప్రయాణించిన వాహక నౌక ఈఓఎస్05 ఉపగ్రహాన్ని నిర్దేశిత సబ్‌జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్(సబ్‌జీటీఓ)లోకి కచ్చితత్వంతో ప్రవేశపె ట్టింది.

రక్షణ, విపత్తుల అంచనాలో కీలకం

ఈఓఎస్05 అధునాతన ఇమేజింగ్ సా మర్థ్యాలతో పనిచేయనుంది. సరిహద్దుల్లో శత్రు దేశాలు తమ సైనిక స్థావరాలను ఎంత రహస్యంగా ఉంచినప్పటికీ వాటిని గుర్తించడంలో ఈ ఉపగ్రహం కీలకంగా ఉపయోగపడనుంది. భూ ఉపరితలంపై జరిగే మార్పులను నిశితంగా పరిశీలించే సామర్థ్యం ఉండటంతో రక్షణ రంగానికి ఇది ఉపయోగకరంగా మారనుంది.

అదేవిధంగా భవిష్యత్తులో ప్రకృతి విపత్తుల ను ముందుగా గుర్తించడం వాటి తీవ్రతను అంచనా వేయడం వంటి అంశాల్లోనూ ఈఓఎస్05 కీలక సేవలు అందించనుంది. దీంతో రక్షణతో పాటు విపత్తు నిర్వహణ, భౌగోళిక పరిశీలన వంటి రంగాల్లోనూ ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది.ఈ విజయంతో భారత అంతరిక్ష పరిశోధన సామర్థ్యం మరోసారి ప్రపంచానికి వెల్లడైం దని, ఇస్రో శాస్త్రవేత్తల కృషికి ఇది నిదర్శన మని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

మూడు బెర్తులు.. ఆరుగురి మధ్య పోటీ

మొదటిపేజీ తరువాయి

చర్చలో ఉంది.

సామాజిక సమీకరణాలే కీలకమా?

మంత్రివర్గ విస్తరణలో ఈసారి సామాజిక సమీక రణాలు ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉంది. కేవలం సీనియార్టీని ప్రామాణికంగా తీసుకోకుం డా.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, రెడ్డి వర్గాలకు ప్రాతినిధ్యం, మహిళలకు అవకాశం, ప్రాంతీయ సమతుల్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే అవ కాశముంది. మూడు ఖాళీలు ఉన్నందున బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెరొకటి చొప్పున పదవులు ఇవ్వాలనే ఫార్ములా ఉంటుందా? లేక రెడ్డి, బీసీ, ఎస్టీ లేదా రెడ్డి, ఎస్సీ, బీసీ వంటి సమీకరణాన్ని అనుసరిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. కేబినెట్ పదవులకు కులాల వారీ రిజర్వేషన్ లేకపోయినా.. రాజకీయంగా సామాజిక సమ తుల్యతను సాధించేందుకు ఆయా వర్గాలకు ప్రా తినిధ్యం కల్పించడం పార్టీలకు కీలక అంశంగా ఉంటుంది.

రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం

ప్రాంతీయ సమతుల్యత కూడా ఈసారి కీలకంగా మారే అవకాశం ఉంది. రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవ డంతో.. ఆ జిల్లాకు చెందిన నేతకు అవకాశం కల్పించాలనే ఆలోచన కాంగ్రెస్‌లో ఉంటే మల్‌రెడ్డి రంగారెడ్డి పేరు బలపడే అవకాశం ఉంది.

అదే సమయంలో ఇతర జిల్లాలకు ప్రాతినిధ్యం, ఆయా ప్రాంతాల్లో పార్టీ బలాన్ని పెంచాల్సిన అవసరం వంటి అంశాలు కూడా పరిగణన లోకి రావచ్చు. దీంతో కేవలం సామాజిక సమీ కరణాలే కాకుండా.. జిల్లాల వారీ రాజకీయ ప్రాతినిధ్యం కూడా మంత్రి పదవుల ఎంపికలో ప్రభావం చూపే అవకాశముంది.

రాజగోపాల్‌రెడ్డికి హామీ

మూడు బెర్తుల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కాంగ్రెస్‌లో చేరే సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన గతంలో పేర్కొన్నారు. దీంతో ఈసారి ఆ హామీని నిలబెట్టుకుంటారా? అన్న చర్చ జరుగుతోంది.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గతంలో ఇచ్చిన హామీని అమలు చేసి నట్టవుతుంది. ఆయన సీనియార్టీ, రాజకీయ అనుభవం కూడా అనుకూలంగా మారవచ్చు. అయితే ప్రస్తుతం పార్టీ అవసరాలు, సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం వంటి అంశాలు తుది నిర్ణయంలో కీలకంగా మారే అవకాశం ఉంది.

రాజగోపాల్‌రెడ్డి.. మల్‌రెడ్డి

రెడ్డి సామాజిక వర్గం నుంచి ఒకరికి మాత్రమే అవకాశం ఇవ్వాలనే నిర్ణయం తీసుకుంటే.. రా జగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి మధ్య పోటీ ఆసక్తికరంగా మారనుంది.

రాజగోపాల్‌రెడ్డికి సీనియార్టీ, గతంలో ఇచ్చిన హామీ అనుకూల అంశాలుగా కనిపిస్తున్నాయి. మల్‌రెడ్డి రంగారెడ్డికి మాత్రం జిల్లా ప్రాతినిధ్యం ప్రధాన బలంగా మారొచ్చు. పార్టీ అధిష్ఠానం ఏ అంశానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందన్నదే ఈ ఇద్దరిలో ఎవరి పేరు ముందుకు వస్తుందో నిర్ణయించనుంది.

ఎస్టీ కోటాలో ఎవరికి?

ఎస్టీ వర్గం నుంచి రాములు నాయక్, రాంచంద్ర నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మూడు బెర్తుల్లో ఒకదాన్ని ఎస్టీ వర్గానికి కేటా యించాలనే నిర్ణయం జరిగితే.. వీరిద్దరిలో ఒకరికి అవకాశం లభించే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఇప్పటికే మంత్రివర్గంలో ఎస్టీ ప్రాతి నిధ్యం ఉన్న నేపథ్యంలో.. మరో ఎస్టీ నేతను ఎంపిక చేయడంలో ప్రాంతీయ సమీకరణా లు, పార్టీకి వారి సేవలు, నియోజకవర్గ బలం వంటి అంశాలు పరిగణనలోకి వచ్చే అవకాశం ఉంది.

ఆది శ్రీనివాస్.. గడ్డం ప్రసాద్

మూడో బెర్తు విషయంలో ఆది శ్రీనివాస్, గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. బీసీ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పార్టీ భావిస్తే ఆది శ్రీనివాస్‌కు అవకాశం లభించవచ్చు. ఎస్సీ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయం తీసుకుంటే గడ్డం ప్రసాద్‌కుమార్ పేరు ముందుకు రావచ్చు.

దీంతో ఈ ఇద్దరి మధ్య పోటీని కేవలం వ్యక్తిగత పోటీగా కాకుండా.. బీసీ, ఎస్సీ సామాజిక సమీ కరణాల్లో ఒక బెర్తు కోసం జరుగుతున్న పోటీగా చూడాల్సి ఉంటుంది.

సీఎం ప్రతిపాదన.. అధిష్ఠానం నిర్ణయం

మంత్రి పదవుల ఎంపికలో ముఖ్యమంత్రి రే వంత్‌రెడ్డి ప్రతిపాదన కీలకంగా ఉంటుంది. అయితే తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానంతో సంప్రదింపుల తర్వాతే వెలువడే అవకాశం ఉంది. దీంతో సీఎం ఎవరిని ప్రతిపాదిస్తారు? అధిష్ఠానం ఎలాంటి ప్రమాణాలను ప్రాతిపదిక గా తీసుకుంటుంది? అన్నది చర్చనీయాంశం గా మారింది.

సీఎంకు సన్నిహితంగా ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారా? లేక పార్టీకి దీర్ఘకాలంగా విధేయంగా ఉన్న నేతలను ఎంపిక చేస్తారా? అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. పార్టీ రాజకీయ అవస రాలకు అనుగుణంగా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను కలిపి తుది జాబితాను రూపొందించే అవకాశం ఉంది.

మూడు బెర్తులకు ఆరు పేర్లు

ప్రస్తుతం ప్రధానంగా వినిపిస్తున్న పేర్లను పరి శీలిస్తే.. మూడు బెర్తులకు ఆరుగురి మధ్య పోటీ ఉన్నట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోం ది. రెడ్డి వర్గం నుంచి రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్లు.. ఎస్టీ వర్గం నుంచి రాములు నాయక్, రాంచంద్ర నాయక్ పేర్లు.. బీసీ, ఎస్సీ సమీకరణంలో ఆది శ్రీనివాస్, గడ్డం ప్రసాద్‌కు మార్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.

ఈ సమీకరణాల్లో ఒక్కో వర్గం నుంచి ఒక్కొక్క రికి అవకాశం ఇస్తే.. సామాజిక, ప్రాంతీయ సమతుల్యత సాధించే అవకాశం ఉంటుంది. అయితే పార్టీ చివరకు ఏ లెక్కను ఎంచుకుం టుందన్నదే అసలు ప్రశ్న.

విస్తరణేనా.. పునర్వ్యవస్థీకరణా?

మంత్రివర్గ విస్తరణ అంటే కేవలం ఖాళీగా ఉన్న మూడు పదవులను భర్తీ చేయడమేనా? లేక మొత్తం మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరిస్తారా? అన్నది మరో కీలక అంశం. పునర్వ్యవస్థీకరణ జరిగితే కొత్తగా మంత్రులను చేర్చడంతోపాటు.. ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు చోటుచేసు కునే అవకాశం ఉంటుంది.

అలా జరిగితే భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వంటి సీనియర్ మంత్రుల శాఖల్లో మార్పులు చేస్తారా? అన్నది ఆసక్తికరంగా మారుతుంది. సీనియర్ నేతల శాఖలను మార్చడం సాధారణ నిర్ణయం కాక పోవడంతో.. అలాంటి చర్య తీసుకుంటే దాని వెనుక స్పష్టమైన రాజకీయ లేదా పరిపాలనా వ్యూహం ఉండే అవకాశం ఉంది.

హోంశాఖపై ఉత్కంఠ

ప్రస్తుతం హోంశాఖ ఖాళీగా ఉండటంతో.. ఆ శాఖను ఎవరికి కేటాయిస్తారన్నది కూడా కీలకంగా మారింది. ముఖ్యమంత్రి తన వద్దే హోంశాఖను కొనసాగిస్తారా? లేక కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చే సీనియర్ నేతకు అప్పగి స్తారా? అన్నదానిపై చర్చ జరుగుతోంది.

ముఖ్యమంత్రి తనకు అత్యంత నమ్మకమైన నేతకు హోంశాఖ అప్పగించే అవకాశాన్నికూడా పూర్తిగా కొట్టిపారేయలేం. అదే సమయంలో సీ నియారిటీ, పరిపాలనా అనుభవాన్ని ప్రాతిపది కగా తీసుకుని శాఖను కేటాయించే అవకాశం కూడా ఉంది.

ఎవరి వైపు మొగ్గు?

ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే.. రాజగోపా ల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి ఇద్దరిలో ఒకరికి రెడ్డి సామాజిక వర్గం ప్రాతినిధ్యం కింద అవకాశం దక్కే అవకాశం ఉందన్న చర్చ ఉంది. అదే విధంగా రాములు నాయక్, రాంచంద్ర నాయ క్‌లలో ఒకరికి ఎస్టీ ప్రాతినిధ్యం కింద అవకాశం రావచ్చనే అంచనాలు ఉన్నాయి.

మూడో బెర్తు మాత్రం బీసీ-ఎస్సీ సమీకరణంపై ఆధారపడే అవకాశం కనిపిస్తోంది. ఆది శ్రీనివా స్, గడ్డం ప్రసాద్‌కుమార్‌లలో ఎవరిని ఎంపిక చేస్తారన్నది పార్టీ సామాజిక సమీకరణంపై ఆధారపడి ఉంటుంది. అయితే ఇవన్నీ ప్రస్తుత రాజకీయ పరిణామాల ఆధారంగా వినిపిస్తు న్న అంచనాలే. తుది నిర్ణయం ముఖ్యమంత్రి ప్రతిపాదన, కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం, సామాజిక-ప్రాంతీయ సమీకరణాలు, పార్టీ భవిష్యత్ రాజకీయ వ్యూహంపై ఆధారపడి ఉంటుంది. మూడు బెర్తుల భర్తీతో సరిపెడతా రా? లేక మంత్రివర్గాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీక రించి శాఖల్లోనూ మార్పులు చేస్తారా? అన్నదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రధాన చర్చగా మారింది.

9 రోజుల చీకటి.. ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు

మొదటిపేజీ తరువాయి

తీసుకురాగలిగాయి.

వరదలతో సొరంగంలో చిక్కుకున్న ఇద్దరు

ఆగస్టు 26న నేపాల్‌లోని త్రిశూలీ నదీ పరి వాహక ప్రాంతంలో భారీ వరదలు, మంచు రాళ్లుబురద ప్రవాహం తీవ్ర విధ్వంసం సృష్టించింది. జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అప్పర్ త్రిశూలీ3ఏ ప్రాజెక్టు సొరంగంలోకి వరద నీరు, భారీగా బురద, రాళ్లు చేరాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న పలువురు కార్మికులు చి క్కుకుపోయారు.

సంజయ్ సహ ఆ సమయంలో ప్రాజెక్టు కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వర్తిస్తున్నా రు. వరద పరిస్థితి ఒక్కసారిగా విషమిం చడంతో అక్కడున్న కార్మికులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఇతరులు బయటకు వెళ్లేలా చూడటంలో నిమగ్నమైన సమయంలో ఆయన మాత్రం సొరంగంలో చిక్కుకుపోయారు. సహచ రులను బయటకు పంపే బాధ్యత తనపై ఉందని ఆయన రక్షణ సిబ్బందికి తెలిపారు. కబీర్ మహార్జన్ కూడా అదే సొరంగంలో చిక్కుకున్నారు. ఇద్దరూ సుమారు 170 మీటర్ల లోపల ఉన్న ప్రాంతంలో ఉన్నట్లు రక్షణ బృందాలు గుర్తించాయి. తొలుత వారి ఆచూకీపై స్పష్టత లేకపోవడంతో కు టుంబాల్లో ఆందోళన నెలకొంది.

తొమ్మిది రోజుల పాటు చీకటిలోనే..

సొరంగం బయట నుంచి పూర్తిగా మూసు కుపోవడంతో లోపల చిక్కుకున్న వారికి ఆహారం, నీరు అందలేదు. అయినప్పటికీ తొమ్మిది రోజుల పాటు వారు ప్రాణాలతో ఉండగలిగారు. సొరంగంలో కొన్ని ప్రాం తాల్లో గాలి నిలిచిన ఖాళీలు ఉండటం వారి ప్రాణాలను నిలబెట్టి ఉండొచ్చని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. అయితే వారు తొమ్మిది రోజులు ఎలా జీవించగలిగారనే దానిపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాలే దు. సంజయ్ మాత్రం ఈ కఠిన పరిస్థితుల్లో తనకు ఆధ్యాత్మిక జపమే ధైర్యాన్నిచ్చిందని చెప్పారు. తాను నిరంతరం 'హరే కృష్ణ మహామంత్రం' జపిస్తూ ఉన్నానని రక్షణ సిబ్బందికి వివరించారు. ప్రాణాలతో బయ టపడతానో లేదో తెలియని పరిస్థితిలో ఆ మంత్రం తనకు మానసిక బలాన్ని ఇచ్చిం దని చెప్పారు.

వినిపించిన శబ్దం.. పెరిగిన ఆశ

రక్షణ చర్యలు కొనసాగుతున్న సమయంలో సొరంగం లోపలి నుంచి శబ్దాలు వినిపిం చినట్లు రక్షణ సిబ్బంది గుర్తించారు. దీంతో లోపల ఇంకా ఎవరైనా ప్రాణాలతో ఉండే అవకాశం ఉందన్న ఆశలు పెరిగాయి. రక్షణ బృందాలు బురద, రాళ్లను తొలగి స్తూ సొరంగంలోకి ముందుకు సాగాయి. సుమారు 50 నుంచి 60 మీటర్ల మేర అడ్డుగా ఉన్న శిథిలాలను తొలగించిన తర్వాత కీలక పురోగతి కనిపించింది.

చివరకు సంజయ్, కబీర్‌లను గుర్తిం చారు. శుక్రవారం ఇద్దరినీ సొరంగం నుంచి బయటకు తీసుకొచ్చారు. రక్షణ సమయంలో వారు బురద, బురద నీటితో పూర్తిగా తడిసిపోయి కనిపించారు. బయటకు తీసుకొచ్చిన వెంటనే వైద్య పరీ క్షల కోసం వారిని తరలించారు. తాజా ని వేదికల ప్రకారం సంజయ్ గాయాలు ప్రా ణాపాయ స్థాయిలో లేవు. కబీర్‌కు మాత్రం చేతులు, కాళ్ల కదలికల విషయంలో ఇబ్బం దులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇద్దరి నీ చికిత్స కోసం ఖాట్మండు తరలిస్తున్నారు.

కుటుంబాల్లో ఆనందం


కబీర్ మహార్జన్ భార్య హీరా శోభకు ఆయన బయటకు వచ్చిన వార్త తీవ్ర భావోద్వేగాన్ని కలిగించింది. తొమ్మిది రోజులుగా భర్త తిరిగి వస్తాడన్న ఆశతో ఎదురుచూశామని ఆమె తెలిపారు. ఆ రోజుల్లో తాము తినలేక, నిద్రపోలేక తీవ్ర ఆందోళనకు గురయ్యామ ని చెప్పారు. ఇప్పుడు ఆయన సజీవంగా బయటకు రావడం తమకు కొత్త జీవితంలా ఉందని పేర్కొన్నారు.

ఈ ఇద్దరి రక్షణ నేపాల్‌లో కొనసాగుతు న్న భారీ సహాయక చర్యలకు కొత్త ఆశను తీసుకొచ్చింది. త్రిశూలీ నదీ పరివాహక ప్రాంతంలోని పలు జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇంకా కార్మికుల ఆచూకీ తెలియాల్సి ఉంది. రాయిటర్స్ తాజా నివేదిక ప్రకారం.. ఆరు జలవిద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన సొరంగాల్లో కనీసం 900 మంది చిక్కు కుపోయి ఉండొచ్చని అధికారులు, రక్షణ సిబ్బంది అంచనా వేస్తున్నారు.

కొనసాగుతున్న గాలింపు

ఇద్దరు కార్మికులు తొమ్మిది రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడటం రక్షణ బృందాలకు కీలక విజయంగా మారింది. అదే సమయంలో సొరంగాల్లో చిక్కుకున్న మరికొందరు కూడా ప్రాణాలతో ఉండొచ్చ న్న ఆశలు పెరిగాయి. అందుకే సహాయక చర్యలను మరింత ముమ్మరం చేస్తున్నారు. సొరంగాల్లోని బురద, రాళ్లను తొలగిస్తూ లోపలికి వెళ్లేందుకు మార్గం సుగమం చే స్తున్నారు.

భారీ విపత్తు తర్వాత తొమ్మిది రోజుల పాటు చీకటిలో చిక్కుకుని ప్రాణాలతో బయ టపడిన సంజయ్, కబీర్‌ల కథ ఇప్పుడు నేపాల్‌లో ఆశకు ప్రతీకగా మారింది. వారి రక్షణతో గల్లంతైన ఇతర కార్మికుల కుటుం బాల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. రక్షణ చర్యలు పూర్తయ్యే వరకు మరిన్ని ప్రాణాలను కాపాడేందుకు బృందాలు ప్ర యత్నిస్తున్నాయి.



కొండా సురేఖ సరే మరి పొంగులేటి సంగతేంటి?

- పొంగులేటిపై హరీశ్‌రావు సెటైర్లు
- 22-ఏ భూములపై ప్రభుత్వం బొంకుతోంది
- కొండా సురేఖపై చర్యలు.. పొంగులేటిపై ఎందుకు కాదు?
- పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపణ
- రేవంత్–పొంగులేటి మధ్య ఏం పాత్ర?
- పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలి
- కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన
- సిర్పూర్‌లో ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, (డీడీ9వార్త):

22A భూముల విషయంలో బొంకుతున్నా రని మంత్రి పొంగులేటి మంత్రి పొంగులేటి కాదని ఆయన బొంకులేటి అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలపై ఇవాళ సిర్పూర్ బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో మాట్లాడిన హరీశ్ రావు.. తనను తిట్టారని కొండా సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్ రెడ్డి.. మరి నిషేధిత భూముల పేరిట ప్రజలను పట్టి పీడిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్ర శ్నించారు. రేవంత్ రెడ్డితో పొంగులేటికి ఏం పొత్తుందో చెప్పాలన్నారు. పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా రేవంత్ రెడ్డి నిషేధించా లని డిమాండ్ చేశారు.

సీఎంకో న్యాయాం, సామాన్యులకో న్యాయమా?

సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే.. కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూ రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని, రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22A లోనే ఉందని రేవంత్ ఇల్లు నిషేధిత జాబితాలో పడితే రాత్రికి రాత్రే తీసేసుకున్నా డు.. మరి పేదలకు ఒక న్యాయం, ముఖ్యమం త్రికి ఇంకో న్యాయమా? అని ప్రశ్నించారు. 22A ఒక్క చోట జరిగిన తప్పు కాదని కాగ జ్‌నగర్ నియోజకవర్గంలో ఏకంగా 42,867 ఎకరాల రైతుల భూములు 22ఏ జాబితాలో బందీ అయిందన్నారు. నిషేధిత జాబితాలో పె ట్టారని నిషేధంలో పెట్టిన పేదల భూములను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కబ్జాల రాజ్యమా?

రైతులను కబ్జాదారులుగా అవమానించిన ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పా లని భూములు లేవని బ్యాంకు మేనేజర్లు గెం టేస్తున్నారు.. పెళ్లిళ్లు ఆగిపోతున్నాయి.. ఇది ఇందిరమ్మ రాజ్యమా? కబ్జాల రాజ్యమా? అని నిలదీశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, దళితబం ధు అన్నీ బంద్ అయ్యాయని ప్రతి అవ్వకు, తాతకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.66 వేల బాకీ పడింది.. వడ్డీతో సహా వసూలు చేస్తామన్నారు.

జీఎస్ఎల్వీఎఫ్17 ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి

ఉపగ్రహాన్ని ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి చేర్చగా, తదుపరి కక్ష్య పెంపు ప్రక్రియల ద్వారా తుది కక్ష్యలోకి ప్రవేశపెట్టే కార్యక్రమం కొనసాగు తుంది.

నిరంతర భూ పరిశీలన

ఈఓఎస్05 నుంచి లభించే చిత్రాలు, సమా చారంతో దేశంలోని వివిధ ప్రాంతాలను నిరంతరం పరిశీలించే అవకాశం ఉంటుంది. వ్యవసాయం, నీటి వనరుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ, అటవీ, సముద్ర వనరులు, విపత్తు నిర్వహణ వంటి అనేక రంగాలకు ఉపగ్రహ డేటా ఉపయో గపడనుంది. అత్యవసర పరిస్థితుల్లోనూ ఈ ఉపగ్రహం నుంచి లభించే సమాచారానికి ప్రాధాన్యం ఉంటుంది. వరదలు, తుపానులు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభావిత ప్రాంతాలను వేగంగా గుర్తించడం, పరిస్థితిని అంచనా వేయడం, సహాయక చర్యలకు అవ సరమైన సమాచారాన్ని అందించడం వంటి అంశాల్లో ఈఓఎస్05 సేవలు ఉపయోగపడ నున్నాయి.

వ్యూహాత్మకంగా కీలకం

జియోసింక్రోనస్ కక్ష్య నుంచి నిరంతర పరిశీ లన సామర్థ్యం ఉండటంతో ఈఓఎస్05 వ్యూ హాత్మకంగా కూడా కీలకమైన ఉపగ్రహంగా మారనుంది. దేశ భద్రతకు అవసరమైన భూ పరిశీలన, వ్యూహాత్మక సమాచార సేకరణలో దీని డేటా ఉపయోగపడనుంది. ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ఈ మిషన్ విజయాన్ని



భారత అంతరిక్ష కార్యక్రమానికి ముఖ్యమైన ఘట్టంగా అభివర్ణించారు.

ఈ ప్రయోగంతో ఇస్రో మరోసారి తన ప్రయోగ సామర్థ్యాన్ని చాటుకుంది. ముఖ్యంగా గత జన వరిలో జరిగిన పీఎస్ఎల్వీసీ62 ప్రయోగం వి ఫలమైన తర్వాత ఈ విజయవంతమైన మిషన్ ఇస్రోకు ప్రాధాన్యం సంతరించుకుంది.

ముందున్న మరిన్ని ప్రయోగాలు

ఈఓఎస్05 విజయంతో ఇస్రోకు మరిన్ని కీలక ప్రయోగాలకు మార్గం సుగమమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో ఆరు ప్రయోగాలు చే పట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ తెలిపారు. వీటిలో నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్03తో పాటు గగన్‌యాన్ కార్యక్రమంలో భాగంగా తొలి మానవ రహిత ప్రయోగం కూడా ఉన్నాయి.

కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరం

- కొండా సురేఖ తొలగింపు నిర్ణయం బాధాకరమన్న టీపీసీసీ చీఫ్
- అయితే పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని స్పష్టీకరణ
- హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరిక
- పార్టీలోనే కొనసాగితే సురేఖకు అవకాశాలు ఉంటాయని సూచన
- సీఎం రేవంత్ రెడ్డి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయరని స్పష్టీకరణ

హైదరాబాద్, (డీడీ9వార్త):

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షు డు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్ర మశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. శుక్ర వారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడు తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించక పోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణిం చిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉందని, అందుకే క్రమశి క్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అధి ష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరించారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడాని



కి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంత ర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు. వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడ టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.

"కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడే టప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంట

ఇటలీ ప్రధానిగా మెలోనీ అరుదైన రికార్డు

మొదటిపేజీ తరువాయి

రాజకీయ సంక్షోభాలు లేకుండా ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారు.
రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇటలీలో ప్రభుత్వాల సగటు పదవీకాలం కేవలం 14 నెలలుగా ఉంది. గత 80 ఏళ్లలో ఆ దేశం ఏకంగా 68 ప్రభుత్వాలను చూసింది. తరచూ ప్రభుత్వ మార్పులు, రాజకీయ సంక్షోభాలతో సతమతమైన ఇటలీలో మెలోనీ ప్రభుత్వం మాత్రం స్థిరంగా కొనసాగడం ప్రాధాన్యత సంతరించుకుంది.
మెలోనీ రికార్డు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మెలోనీ నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి ఈ ఘనత నిదర్శనమని పేర్కొన్నారు. భారత్‌ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో మెలోనీ స్నేహం కీలక పాత్ర పోషించిందని మోదీ కొనియాడారు.
భారత్‌ఇటలీ భవిష్యత్ సంబంధాల కోసం సన్నిహిత సహకారాన్ని కొనసాగించేందుకు భారత్ ఎదురుచూస్తోందని మోదీ తెలిపారు. మెలోనీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానివ్వం..

- వెయ్యి రోజులుగా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- తీవ్ర అంతర్గత సంక్షోభంలో కాంగ్రెస్ ప్రభుత్వం
- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవాలి
- కొండా సురేఖ, సుస్మిత వ్యాఖ్యలపై జగదీశ్‌రెడ్డి ఫైర్
- సీఎం రేవంత్‌పైనే చర్యలు తీసుకోవాలి
- రేవంత్‌రెడ్డిని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- సురేఖ తమకు టచ్‌లో లేరన్న జగదీశ్‌రెడ్డి
- సుస్మిత వ్యాఖ్యల వెనుక అవినీతి అనకొండ!
- పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్‌పై ఎందుకు మౌనం?
- ఈడీ ఎందుకు స్పష్టమైన ప్రకటన చేయలేదు?

హైదరాబాద్, (డీడీ9వార్త):

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులుగా ప్రజలను ద్రోహం, మోసం చేస్తోందని, ఆ పార్టీ తీవ్ర అంతర్గత సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం గోదావరి, కృష్ణా నదుల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, కృష్ణా నదిలో మన నీటి హక్కులను కాపాడుకోవాల్సి ఉందన్నారు. కొండా సురేఖ, కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపైనే చర్యలు తీసుకోవాలని, అసలు రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ తమకు టచ్‌లో లేరని, సుస్మిత వ్యాఖ్యల వెనుక ఉన్న ఒక అవినీతి అనకొండ ఉందని వ్యాఖ్యానించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన రైడ్‌పై ఈడీ ఎందుకు స్పష్టమైన ప్రకటన చేయలేదని ప్రశ్నించారు.
సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు దీవెనలు ఉన్నాయని, పొంగులేటికి అసలు రాజకీయ ఓనమాలు తెలియవని జగదీష్ రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కేసులు వేసింది బీఆర్ఎస్ పార్టీయేనని గుర్తుచేశారు. శాసన సభ ఎథిక్స్ కమిటీకి నిజాయితీ ఉండాలని, అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై ఆ కమిటీ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇతర పార్టీల నాయకుల చేరికలపై మాట్లాడుతూ.. కొండా సురేఖను బీఆర్ఎస్ పార్టీలోకి రానివ్వబోమని, తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వమని స్పష్టం చేశారు. అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అప్లికేషన్ పెట్టుకున్నా పార్టీలోకి తీసుకోమని, గతంలో ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలు రావాలనుకున్నా బీఆర్ఎస్ తీసుకోలేదని వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఆయన డబ్బులకు అమ్ముడుపోయినట్టేనని పేర్కొన్నారు.
పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో వారి క్యారెక్టర్ ఆధారంగా ఒకరిద్దరిని తప్ప ఎవరినీ తిరిగి చేర్చుకోమని, ప్రస్తుతం పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగకపోయినా, రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్ కచ్చితంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏపీలో చంద్రబాబుపై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందని, డీలిమిటేషన్ జరిగితే ఆ ప్రజా వ్యతిరేకత నుంచి బయటపడవచ్చని చంద్రబాబు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

ఏల్తూరి సరిత ని సన్మానించిన కందుల సంధ్యారాణి.

డిడి9వార్త / రామగుండం సెప్టెంబర్ 5:

ఈరోజు భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఏల్తూరి సరిత మరియు జనరల్ సెక్రటరీ సుల్వా పద్మను భారతీయ జనతా పార్టీ నాయకురాలు కందుల సంధ్యారాణి చేతుల మీదుగా ఏల్తూరి సరితని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.



నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న.... ఉప సర్పంచ్ గాండ్ల సురేష్.

- శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా.. శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ చారిటీ ట్రస్ట్ విద్యార్థిని విద్యార్థులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం..

మణుగూరు. సెప్టెంబర్ 4 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు ప్రాంతానికి చెందిన అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా.. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని, మణుగూరు మండలం,ముత్యాలమ్మ నగర్ పంచాయతీ, సంతోష్ నగర్ గ్రామం నందు గల శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ చారిటీ ట్రస్ట్ నందు చదువుతున్న సుమారు 90 మంది విద్యార్థినీ,విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వాహకులు నరేష్, చంద్రశేఖర్, రవి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కనీవినీ ఎరుగని రీతిలో భద్రాద్రి అభివృద్ధి

- రూ.351 కోట్లతో భద్రాద్రి ఆలయ పునఃనిర్మాణ పనులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి
- పునఃనిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి
- భక్తులు మెచ్చేలా విశాలంగా ఆలయ నిర్మాణం
- అత్యంత సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతామని వెల్లడి
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- గోదావరి తీరంలోని ఆలయాలకు ప్రత్యేక ప్రాధాన్యం

హైదరాబాద్, (డీడీ9వార్త):

భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలో స్వామివారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణ పనులను పరిశీలించి అధికారులతో పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.
భద్రాచలం ఆలయ పునఃనిర్మాణ పనులను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని మంత్రి తెలిపారు. రూ.351 కోట్లతో కొనసాగుతున్న ఈ పనులను భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ఆలయ నిర్మాణంలో విశాలతతో పాటు సౌందర్యానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.భక్తులు ఆలయానికి వచ్చినప్పుడు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మెరుగైన వసతులు పొందేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.
భద్రాద్రి ఆలయాన్ని భక్తులు మెచ్చేలా విశాలంగా, అత్యంత సుందరంగా పునర్నిర్మిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల అభివృద్ధిని సమగ్రంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాములోరి ఆలయానికి ఉన్న ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గోదావరి తీరంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు** వెల్లడించారు. ఈ క్రమంలో ఆయా ఆలయాల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు.
ఈ సమగ్ర ప్రణాళికలో భాగంగా భద్రాచలానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. రాములోరి ఆలయంతో పాటు భద్రాచలం పట్టణాన్ని కూడా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే భద్రాచలంలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.గోదావరి తీరంలోని ఆలయాలను ఒక సమగ్ర ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం ద్వారా భక్తులకు మరింత మెరుగైన అనుభవాన్ని అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. పుష్కరాల నాటికి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

డేటా, ఏఐ రంగాలదే భవిష్యత్

- డేటా, ఏఐ, కంటెంట్ రంగాల్లో అపార అవకాశాలు
- టెక్నాలజీ ప్రపంచాన్ని రెండు దశాబ్దాలుగా దగ్గరగా చూశా
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కంటెంట్ వినియోగం
- డేటా నిల్వ, నిర్వహణలో కాన్‌స్టర్‌దే కీలక పాత్ర
- టైర్-2, టైర్-3 నగరాలపై కాన్‌స్టర్ ఫోకస్ అభినందనీయం
- చిన్న పట్టణాల యువతలో అవకాశాలను అందిపుచ్చుకునే తపన
- ఉద్యోగాల కోసం యువత హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేదు
- కంపెనీలే యువత వద్దకు వెళ్లి అవకాశాలు కల్పించాలి
- ప్రపంచ టైమ్‌జోన్లలో పనిచేయడం సవాలుతో కూడుకున్నదే
- టెక్నాలజీ రంగంలో యువతకు అద్భుతమైన భవిష్యత్

హైదరాబాద్, (డీడీ9వార్త):

ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతున్నదని.. ముఖ్యంగా డేటా, డేటా సెంటర్లు, సర్వర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), కంటెంట్ రంగాల్లో అపారమైన అవకాశాలు ఏర్పడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఫీనిక్స్ ప్రైమియా భవనంలో కాన్‌స్టర్ సొల్యూషన్స్ కంపెనీ నూతన కార్యాలయాన్ని కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సంస్థ సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు కంపెనీ కార్యకలాపాలు, వ్యాపార విస్తరణ ప్రణాళికలు, భవిష్యత్ లక్ష్యాలను కేటీఆర్‌కు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం, పరిశ్రమ రెండు రంగాల నుంచి రెండు దశాబ్దాలుగా టెక్నాలజీ ప్రపంచాన్ని అత్యంత దగ్గరగా చూశానని.. ఈ రంగాల్లో పనిచేస్తున్న వారికి అద్భుతమైన భవిష్యత్ ఉన్నదని పేర్కొన్నారు. అమెరికాలో విద్యాభ్యాసం చేసి అక్కడ కొంతకాలం ఉద్యోగం చేసిన అనుభవం ఉన్నదని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ టైమ్‌జోన్లలో పనిచేస్తూ, అనేక దేశాల ఖాతాదారులతో కలిసి పనిచేయడం ఎంతటి సవాలో తనకు తెలుసన్నారు. కాన్‌స్టర్ పేరుపై సరదాగా స్పందించిన కేటీఆర్.. సంస్థ పేరు వెనుక ఉన్న 'కన్వర్జెన్స్ ఆఫ్ స్టోరేజ్' భావన తనకు ఆసక్తికరంగా అనిపించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కంటెంట్ వినియోగం, ఉత్పత్తి విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో దానిని నిల్వ చేయడం, నిర్వహించడం, ప్రపంచానికి చేరవేయడంలో కాన్‌స్టర్ వంటి సంస్థలకు కీలక పాత్ర ఉంటుందని చెప్పారు. కాన్‌స్టర్ సొల్యూషన్స్ టైర్ 2, టైర్ 3 నగరాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. చిన్న పట్టణాలు, నగరాల నుంచి వచ్చే యువతలో అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఆకలి, పట్టుదల ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రతిభావంతులైన యువతను ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు తీసుకురావడం కంటే, కంపెనీలు వారివద్దకే వెళ్లి అవకాశాలు కల్పించాలని సూచించారు.

కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదిక నుంచి ఆహ్వానం అందింది. యూరప్‌లో స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్, పెట్టుబడుల రంగాలకు సంబంధించిన ప్రముఖ కార్యక్రమం లక్సెంబర్గ్ వెంచర్ డేస్2026లో కీలకోపన్యాసం చేయాలని నిర్వాహకులు కేటీఆర్‌ను ఆహ్వానించారు. లక్సెంబర్గ్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. ఆసియా, యూరప్ దేశాల్లో పెట్టుబడుల విధానాలు ఎలా భిన్నంగా ఉంటాయి? పెట్టుబడిదారుల రిస్క్ తీసుకునే ధోరణి, స్టార్టప్ వ్యవస్థాపకుల అంచనాలు, పెట్టుబడి అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం వంటి అంశాలపై ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సెషన్‌లో కేటీఆర్ మాట్లాడాలని నిర్వాహకులు కోరారు.

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం..

- హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ గ్రామాల్లో 'బాకీ కార్డుల' పంపిణీ..

సెప్టెంబర్ 04 డిడి9 వార్త వెంకటాపురం.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లా వెంకటాపురం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడవర్టీ నర్సింహమూర్తి, మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆదేశాల మేరకు వీరభద్రవరం గ్రామంలో సర్పంచ్ షోలం హోంపతి, బీఆర్ఎస్ నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.
కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు, ప్రజా సమస్యలు, పాలనలో వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తూ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు.
ప్రజల కోసం.. ప్రజల గొంతుకగా.. పాలకుల వైఫల్యాలపై నిరంతర పోరాటమే బీఆర్ఎస్ లక్ష్యం అని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది..

- వృద్ధులు, దివ్యాంగులు, మహిళల సదస్సులో బీఆర్ఎస్ నేతల ధ్వజం.

మణుగూరు. సెప్టెంబర్ 4(డి డి 9వార్త)

ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. మణుగూరు మండలం అశోక్ నగర్ గ్రామం లో శుక్రవారం జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా చేపడుతున్న 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మణుగూరులో వృద్ధులు, దివ్యాంగులు, మహిళలతో సదస్సు, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వృద్ధులకు, మహిళలకు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా నట్టేట ముంచిందని ఆరోపించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సంక్షేమ, సౌకర్యాలను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.
మహిళలకు కేవలం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, మిగిలిన హామీలను విస్మరించిందని విమర్శించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, నాయకులు ముత్యం బాబు, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను, యాదగిరి గౌడ్, అడపా అప్పారావు, ఆవుల నరసింహారావు, వేల్పుల సురేష్, సృజన్, లక్ష్మి, శ్రీలత, శారద, మౌలానా తదితరులు పాల్గొన్నారు.





భక్తుల జయజయధ్వానాల మధ్య ఉట్టి కొట్టే వేడుక

- శ్రీకృష్ణ దేవాలయంలో వైభవంగా జన్మాష్టమి ఉత్సవాలు

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 4 (డిడి9 వార్త)

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని భద్రాచలం రామాలయం వీధిలోని శ్రీకృష్ణదేవాలయంలో శుక్రవారం ఉట్ల పండుగను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి వివిధ రకాల తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. సర్పంచ్ పూనెం కృష్ణదొర, ఆలయ కమిటీ చైర్మన్ బొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టిని కొట్టేందుకు యువత ఉత్సాహంగా పోటీపడగా, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఉట్టి కొట్టే వేడుక అద్యంతం భక్తులను అలరించింది.అంతకుముందు రామాలయంలో ఉట్ల పండుగలో భాగంగా దర్బారు సేవ అనంతరం శ్రీకృష్ణావతార రాముడికి లాలలు, జోలలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. బాలకృష్ణుడి లీలలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి.

- **కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు.**

డిడి9వార్త / రామగుండం సెప్టెంబర్ 5:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంట-వార్పు, మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా ₹2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద ₹2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.

•కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ - పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, తల్లిదండ్రులపై వివాహ భారం తగ్గించేందుకు తోడ్పడింది.

•ఆసరా పింఛన్లు - వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించింది.

•కేసీఆర్ కిట్ - గర్భిణులు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల కోసం నగదు ప్రోత్సాహంతో పాటు అవసరమైన వస్తువులు అందించే కార్యక్రమంగా అమలైంది.

అమ్మ ఒడి - గర్భిణులకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేసింది.

•వీణ/మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు - మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపు, రుణాలు, చిన్నతరహా ఉపాధి కార్యకలాపాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించింది.

•షీ టీమ్స్ - మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వేధింపులపై చర్యలకు ప్రాధాన్యం ఇచ్చారు. గురుకులాలు,విద్యాసదుపాయాలు -బాలికలు, పేద విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారుగా కాకుండా, కుటుంబానికి ఆర్థిక బలంగా, సమాజంలో గౌరవంగా నిలబెట్టే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని హరీష్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మూల





విజయ రెడ్డి,తస్నిమ్ భాను, అనుముల కళావతి, పర్షస్వాతి,బోడకుంట వెంకటలక్ష్మి,శాంతిలక్ష్మి, కృష్ణవేణి,రంగు దుర్గాప్రసాద్,కంకల దేవేందర్, బక్కి కిషన్, యువరాజ్ నేత, సార్ల ఉదయ్, ఎర్ర వెల్లి శ్రీనివాసరావు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం..

- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

మణుగూరు. సెప్టెంబర్ 4



సెప్టెంబర్ 5న (నేడు) నిర్వహించనున్న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యాబోధనలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశ భక్తి వంటి ఉన్నతమైన విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయుల దినోత్సవం, సమాజ నిర్మాణంలో గురువుల గొప్పతనాన్ని గుర్తు చేసే ప్రత్యేకమైన రోజని అన్నారు.ప్రస్తుత కాలంలో విద్యారంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నప్పటికీ, విద్యార్థులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు చిర స్మరణీయమని ఎమ్మెల్యే తెలిపారు.పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాల కల్పనకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో సేవలందిస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

జంపన్నవాగును కొల్లగొడుతున్న ఇసుక దందా..!

- **అనుమతి పేరుతో అక్రమ తరలింపులు.. పగలు–రాత్రి తేడా లేకుండా ఇసుక రవాణా**
- **మిషన్లతో తవ్వకాలు.. లారీల్లో తరలింపు.. పట్టణాలకు యథేచ్ఛగా అమ్మకాలు..!**
- **వాగుకు ఇరువైపులా భూములకు ముప్పు.. అధికారుల మౌనంపై అనుమానాలు**

ఏటూరునాగారం క్రైం సెప్టెంబర్ 04 డిడి వార్త.

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని జంపన్నవాగులో ఇసుక తవ్వకాలు హద్దులు దాటుతున్నాయా..? అనుమతుల పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారా..? పగలు-రాత్రి తేడా లేకుండా మిషన్లతో ఇసుకను తవ్వి ట్రాక్టర్లు,టిప్పర్లు,లారీల్లో తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.ఒకప్పుడు సహజ వనరుగా ఉన్న జంపన్నవాగు ఇప్పుడు ఇసుక వ్యాపారానికి కేంద్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిషన్లతో తవ్వకాలు..

వరుసగా కదులుతున్న టిప్పర్లు...!

ఊరట్టం కాజ్‌వే వద్ద ఇప్పటికే పెద్దఎత్తున ఇసుకను తవ్వి తరలించారని,ప్రస్తుతం చిలకలగుట్ట వైపు కూడా తవ్వకాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.మిషన్లతో ఇసుకను తవ్వి ట్రాక్టర్లలో పోసి,అక్కడి నుంచి లారీల్లోకి తరలిస్తున్నట్లు చెబుతున్నారు.రైలుపెట్టెల్లా వరుసగా టిప్పర్లు కదులుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వరంగల్, హైదరాబాద్, కొత్తగూడెం,ములుగు ,ఆలేరు తదితర పట్టణాలకు ఇసుక తరలించి విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.సోషల్ మీడియాలో సైతం ఇసుక రవాణాకు సంబంధించిన ప్రచారం జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

వాగు కొల్లగొడితే.. భూములకు వరద ముప్పు..!

జంపన్నవాగు నుంచి ఇష్టారాజ్యంగా ఇసుకను తొలగిస్తే వాగు సహజ ప్రవాహ మార్గం దెబ్బతినడంతో పాటు,వాగుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ భూములకు భవిష్యత్తులో వరద నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇసుక తవ్వకాలపై నిబంధనలు,పర్యావరణ పరిరక్షణ,వాగు సహజ స్వరూపం వంటి అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకుంటున్నారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

'మాకే ఇవ్వాలి' అన్న గిరిజనుల వినతి.. మరి ఇప్పుడు ఇంత ఇసుక ఎలా..?

మేడారం,రెడ్డిగూడెం,ఊరట్టం తదితర ప్రాంతాలకు చెందిన గిరిజనులు, పూజారులు తమ హక్కుల ప్రకారం జంపన్నవాగులోని ఇసుకను తమకు అనుమతించాలని తహశీల్దార్‌ను కోరినప్పటికీ అనుమతి నిరాకరించారని పూజారుల సంఘం ప్రతినిధులు చెబుతున్నారు.అయితే



అదే వాగులో ఇతరులు భారీ స్థాయిలో ఇసుక తవ్వకాలు చేపట్టి తరలిస్తున్నారనే ఆరోపణలు రావడంతో గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ హక్కులను పక్కనపెట్టి ఇతరులకు ఎలా అవకాశం కల్పిస్తున్నారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

కోట్లు కురిపిస్తున్న ఇసుక దందా...?

జంపన్నవాగులో ఇసుక తరలింపు కొందరికి భారీ వ్యాపారంగా మారిందని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇసుక తవ్వకాలు, రవాణా,విక్రయాల ద్వారా పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి'అన్న చందంగా ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని ఉపయోగించు కుంటున్నారనే ఆరోపణలు స్థానికుల్లో వినిపిస్తున్నాయి.సంబంధిత శాఖల్లో అధికారులు బదిలీ అయ్యేలోపు అందినంత దండుకోవాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.జంపన్నవాగులో ఇసుక తవ్వకాలు నిజంగా నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయా..? ఎంత పరిమాణంలో ఇసుక తవ్వకాలకు అనుమతి ఉంది..? ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తవ్వకాలకు అనుమతించారు..? రోజుకు ఎన్ని వాహనాలు ఇసుక తరలిస్తున్నాయి..?రవాణాకు అవసరమైన అనుమతులు, రాయల్టీలు చెల్లిస్తున్నారా..?ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందగా అధికారుల మౌనం ఎందుకు...?

ట్రాక్టర్ యజమానులకు ఉపాధి..

యజమానులకు కోట్ల వ్యాపారమా..?

ఇసుక తవ్వకాలతో ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు ఉపాధి లభిస్తున్నప్పటికీ..దీని వెనుక అసలు లాభం ఎవరికి దక్కుతోంది..? ఇసుకను తవ్వేది ఎవరు..? తరలించేది ఎవరు..?విక్రయించేది ఎవరు..?అనుమతుల పరిధిని దాటి తవ్వకాలు జరిగితే పర్యవేక్షించాల్సిన బాధ్యత





కృష్ణుడి వేషాల్లో.. చిన్నారుల సందడి!

- **పద్మావతి కాలనీలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**
- **భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీవాసులు.. ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు**
- **మన కాలనీ.. మన కుటుంబం" అంటూ ఒక్కటైన కాలనీవాసులు.. అంగరంగ వైభవంగా ఉత్సవాలు**

పెద్దపల్లి బ్యూరో,
సెప్టెంబరు 04 (డిడి9 వార్త):





శ్రీకృష్ణుడి నామస్మరణతో పద్మావతి కాలనీ మార్మోగింది. చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణలు.. సాంస్కృతిక కార్యక్రమాలు.. మహిళలు, యువత, పెద్దల సందడితో 49వ డివిజన్ పద్మావతి కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

పద్మావతి కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు, నడిపెల్లి మురళీధర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది.

కృష్ణుడి వేషాల్లో చిన్నారుల కనువిందు


వేడుకల్లో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో మురిపించారు. చిన్నారుల కృష్ణవేషాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల ఆటపాటలు, సందడితో కాలనీ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారులను చూసేందుకు తల్లిదండ్రులు, మహిళలు, కాలనీ పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు కేవలం దేవుడు మాత్రమే కాదని, ధర్మం, ప్రేమ, స్నేహం, సమానత్వం, ధైర్యం, కర్తవ్యాన్ని ప్రపంచానికి బోధించిన మహనీయుడని అన్నారు. ఆయన బోధనలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు.

ఐక్యతకు ప్రతీకగా ఉత్సవం

అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా ప్రపంచానికి కర్తవ్యనిష్ఠ, ధర్మం, నిజాయితీ సందేశాలను అందించారని అన్నారు. పిల్లలకు శ్రీకృష్ణుడి జీవితంలోని మంచి విలువలను చిన్ననాటి నుంచే తెలియజేయాలని సూచించారు.

పిల్లలు శ్రీకృష్ణుడిలా తెలివిగా, ధైర్యంగా, స్నేహభావంతో మెలుగుతూ పెద్దలను గౌరవించేలా ఎదగాలని ఆకాంక్షించారు. "మన కాలనీ.. మన కుటుంబం" అనే భావనతో కాలనీవాసులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...పండుగలు కేవలం ఆచారాలకు పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను తరువాతి తరాలకు పరిచయం చేసే వేదికలుగా నిలవాలని అన్నారు. చిన్నారులను సంప్రదాయ పండుగల్లో భాగస్వాములను చేయడం ద్వారా మన సంస్కృతిపై వారికి ఆసక్తి, అవగాహన పెరుగుతుందని తెలిపారు. పద్మావతి కాలనీలో ప్రతి పండుగను కాలనీవాసులందరూ కలిసి నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా కాలనీ సంక్షేమం, ఐక్యతే లక్ష్యంగా అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. కాలనీ అభివృద్ధితో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కార్యక్రమానికి పారుపల్లి రాజలింగం వ్యాఖ్యాతగా వ్యవహరించి తన వాక్చాతుర్యంతో వేడుకలను ఆద్యంతం ఉత్సాహభరితంగా కొనసాగించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాస సత్యనారాయణ, ట్రెజరర్ పెరటి రవీందర్‌రెడ్డి, కాలనీ పెద్దలు జాగిరి చంద్రమౌళి, పిట్ట లక్ష్మీనరసయ్య, అలిశెట్టి రమేష్, బండ శ్రీనివాస్, అంబటి సతీష్, కమిటీ సభ్యులు, మహిళలు, యువత, చిన్నారులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి,సౌభాగ్యాలు నిండాలని ప్రార్థించారు.

మణుగూరు. సెప్టెంబర్ 4(డి డి 9వార్త)

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో వేంచేసి ఉన్నశ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు నింపాలని శ్రీకృష్ణ పరమాత్మను ప్రార్థించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఆలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణ పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని ఆలయ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ మండపం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల మరియు టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, ఆలయ నిర్వాహకులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.





పుష్కరాల లోపు నూతన విస్టా కాంప్లెక్స్ నిర్మించాలి

- **మంత్రి పొంగులేటిని కోరిన విస్టా కాంప్లెక్స్ పాత వ్యాపారస్తులు**

భద్రాచలం టౌన్, (డీ డీ 9 వార్త)

విస్టా కాంప్లెక్స్ పాత వ్యాపారస్తులు తమకు తిరిగి దుకాణాలు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. భద్రాచలం సభ్యులు చెంచు సుబ్బారావు, బొంత రమణ ఆధ్వర్యంలో మంత్రికి ఈ మేరకు వ్యాపారుల సమక్షంలో వినతి పత్రం అందజేశారు. గత 15 20 ఏళ్లుగా విస్టా కాంప్లెక్స్ లో వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వ్యాపారస్తులు తెలిపారు. రామాలయ అభివృద్ధికి సహకరించేందుకు తమ దుకాణాలను స్వచ్ఛందంగా ఖాళీ చేసి దేవస్థానానికి అప్పగించామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కరాల లోపే నూతన కాంప్లెక్స్ నిర్మించి, పాత వ్యాపారస్తులకే దుకాణాలు కేటాయించాలని మంత్రి పొంగులేటిని విజ్ఞప్తి చేశారు. అప్పులు చేసి కొనుగోలు చేసిన సరుకులు దుకాణాలు లేకపోవడంతో నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విస్టా కాంప్లెక్స్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- **కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసింది**
- **భద్రాచలంలో బీఆర్ ఎస్ మహిళా విభాగం నిరసన**

భద్రాచలం టౌన్, (డీ డీ 9 వార్త)

ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఆర్ ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని విస్మరించిందన్నారు. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఖాతాలో జమ చేస్తామని, చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీ అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మహిళలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్ , కొల్లం జయ ప్రేమ్ కుమార్ , రేపాక పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, మన్మధ, ప్రసాద్ , సాయిబాబా, అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్ , రవి, మండల మహిళా నాయకురాలు ఎండీ ముంతాజ్ , తెల్లం కామేశ్వరి, కనితి రాధా, మీడియం నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, మదారి, రహిమాన్ , ఖాదర్ బీ, బోడామణి, సుశీలమ్మ, సలోమి తదితర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- **కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసింది**
- **భద్రాచలంలో బీఆర్ ఎస్ మహిళా విభాగం నిరసన**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 4 (డీ డీ 9 వార్త)

ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఆర్ ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని విస్మరించిందన్నారు. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఖాతాలో జమ చేస్తామని, చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీ అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మహిళలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్ , కొల్లం జయ ప్రేమ్ కుమార్ , రేపాక పూర్ణ చంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, మన్మధ, ప్రసాద్ , సాయిబాబా, అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్ , రవి, మండల మహిళా నాయకురాలు ఎండీ ముంతాజ్ , తెల్లం కామేశ్వరి, కనితి రాధా, మీడియం నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, మదారి, రహిమాన్ , ఖాదర్ బీ, బోడామణి, సుశీలమ్మ, సలోమి తదితర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







ముక్కోటి నాటికి ఉత్తర ద్వార పనులు పూర్తి చేయాలి

- **పుష్కరాల నాటికి ఘాట్ల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**
- **నాణ్యతలో రాజీ వద్దు.. అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం**

భద్రాచలం, సెప్టెంబరు 4 (డిడి9 వార్త)

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాచలం వచ్చిన ఆయన శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణతో కలిసి ఆలయానికి చేరుకున్న మంత్రికి ఐటీడీఏ పీఓ రాహుల్, ఆలయ ఈవో దామోదర్, తహసీల్దార్ రవికుమార్, ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం అందించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

పనుల పురోగతిపై క్షేత్రస్థాయి పరిశీలన

దర్శనం అనంతరం ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, మాడవీధుల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్టర్లతో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు.

ఈ ఏడాది డిసెంబరులో నిర్వహించనున్న ముక్కోటి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి ఉత్సవాల నాటికి మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.

పుష్కరాల నాటికి ఘాట్లు సిద్ధం చేయాలి

2027 జూన్, జూలైలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి గోదావరి పరివాహక ప్రాంతంలోని ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ఇప్పటి నుంచే పనులను వేగవంతం చేయాలని సూచించారు.

భద్రాచలం ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.276 కోట్ల నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. దశాబ్దాల పాటు పటిష్టంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పొంగులేటి పేర్కొన్నారు. ఈ ఏడాది శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





కాటాపురంలో డెంగ్యూ.. మలేరియా కలకలం..!

- **కాటాపురం ఆసుపత్రిలో డాక్టర్ కరువు..!**
- **క్రాస్‌రోడ్‌లో జ్వరాల విజృంభణ.. విలవిల్లాడుతున్న ప్రజలు**
- **వైద్యం కోసం వరంగల్, హనుమకొండకు పరుగులు..**
- **హెల్త్ క్యాంపులు ఎక్కడ..? ఇంటింటి వైద్యం ఏదీ..?**
- **ములుగు డీఎంహెచ్‌వో స్పందించరా..?**

తాడ్వాయి-డిడి 9 వార్త సెప్టెంబర్ 4

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామాన్ని జ్వరాలు వణికిస్తున్నాయి. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో డెంగ్యూ ,మలేరియా అనుమానిత జ్వరాలతో పలువురు బాధపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దోమల బెడద తీవ్రంగా పెరగడంతో చిన్నారులు, పెద్దలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో కొందరు మెరుగైన వైద్యం కోసం వరంగల్, హనుమకొండలోని ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.

క్రాస్‌రోడ్‌లో జ్వరాల కలకలం..!

క్రాస్‌రోడ్ పరిధిలోని పలు ఇళ్లలో జ్వరాలు రావడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. దోమకాటుతో చర్మంపై దద్దుర్లు,జ్వరంతో బాధపడుతున్న చిన్నారులు,పెద్దలు ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. దాదాపు పది ఇళ్లలో జ్వరాల సమస్య కనిపిస్తోందని,కొందరి పరిస్థితి ఎక్కువ కాలం జ్వరం తగ్గకపోవడంతో పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తీసుకెళ్తున్నామని బాధిత కుటుంబాలు పేర్కొంటున్నాయి. జ్వరాల తీవ్రత పెరుగుతున్నప్పటికీ గ్రామంలో వైద్యపరమైన ముందస్తు చర్యలు కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఆసుపత్రిలో డాక్టర్ లేరు.. వైద్యం లేదు..!

కాటాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సిబ్బంది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని స్థానికులు అంటున్నారు.జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు పరీక్షలు చేయాల్సి ఉండగా,అలాంటి చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హెల్త్ క్యాంపులు ఎక్కడ..?

డెంగ్యూ,మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అనుమానిత కేసులను గుర్తించి పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.అయితే కాటాపురంలో ఇప్పటివరకు ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి జ్వరపీడితులను గుర్తించి



పరీక్షలు నిర్వహించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టడంలో అధికారులు వేగం పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

డీఎంహెచ్‌వో గారు పట్టించుకోరా..?

కాటాపురంలో జ్వరాల పరిస్థితిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. పరిస్థితిని పరిశీలించేందుకు ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి,అవసరమైన వైద్య బృందాలను పంపించాలని డిమాండ్ చేస్తున్నారు.కనీసం డిప్యూటీ డీఎంహెచ్‌వో స్థాయి అధికారులు కూడా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.

దోమల బెడదపై చర్యలేవీ..?


గ్రామంలో దోమల ప్రభావం పెరుగుతున్నప్పటికీ దోమల నివారణకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు,ఫాగింగ్,నిల్వ నీటి ప్రాంతాల గుర్తింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.జ్వరాలు మరింత విస్తరించకుండా తక్షణమే వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాలని అంటున్నారు.

ఇప్పటికైనా స్పందించాలి...!

కాటాపురంలో జ్వరాలపై అధికారులు వెంటనే ప్రత్యేక వైద్య బృందాలను పంపించి,ఇంటింటి సర్వే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అనుమానిత డెంగ్యూ, మలేరియా కేసులకు పరీక్షలు నిర్వహించి,అవసరమైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో జ్వరాలు మరింత విస్తరించకముందే వైద్య ఆరోగ్యశాఖ స్పందించి సమగ్ర నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







భద్రాచలం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

- **భద్రాచలం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 2 (డీ డీ 9 వార్త)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం మండల స్థాయిలో ఎనిమిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు ఎంఈవో బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. సెప్టెంబర్ 5న సాయంత్రం 3 గంటలకు మండల విద్యా వనరుల కేంద్రంలో అవార్డు ప్రధానోత్సవం నిర్వహించనున్నట్లు ఎంఈవో తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా బీవీ రత్నకుమారి, కే. పుష్పలత, బి. జయబాబు, పి. నాగమణి ఎంపికయ్యారు. అలాగే ఎస్. అరుణకుమారి, ఎస్. ఆశాలత, ఎస్. శ్రీదేవి, జి. తిరుమలకుమారి ఎంపికయ్యారు. పాఠశాలల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానిస్తున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు అన్ని సంఘాలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ, టీఎస్ యూటీఎఫ్ , ఏటీఎఫ్ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. టి. రామకృష్ణ, బి. కృష్ణ, ఎస్. విజయ్ కుమార్, కే. శ్రీనివాసరావు, ప్రసాద్ బాబు, కలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.న్స్



ఆలయ పనుల్లో వేగం పెంచాలి

- 24 గంటలు.. మూడు షిఫ్టుల్లో పనులు
- నాణ్యతలో రాజీ వద్దు
- ఆలయ నిర్మాణ పనులపై మంత్రి పొంగులేటి సమీక్ష
- గత పాలకుల వైఫల్యంతోనే పోలవరం ముప్పు
- విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

భద్రాచలం సెప్టెంబరు 4 (డీడీ9 వార్త):

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆలయ పనులను మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా 24 గంటల పాటు కొనసాగించాలని సూచించారు. శుక్రవారం స్వామివారిని దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి ఆలయ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఆలయ నిర్మాణ పనులు ఇప్పటివరకు కేవలం 25 శాతం మాత్రమే పూర్తికావడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం, అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని సూచించారు. ఆలయ నిర్మాణానికి వినియోగించే రాళ్ల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, మేలిమి నాణ్యత కలిగిన రాళ్లనే వినియోగించాలని నిర్మాణ సిబ్బందికి సూచించారు.

దేవాదాయ శాఖపై తమకు పూర్తి నమ్మకం ఉందని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఐటీడీఏ పీవో రాహుల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలను ఆలస్యం చేయకుండా తక్షణమే తీసుకోవాలని, అవసరాల జాబితా, కార్యాచరణ ప్రణాళికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు. నిధులు, అనుమతులు అవసరమైన పక్షంలో తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి వాటిని వెంటనే మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

గత పాలకుల వైఫల్యంతోనే పోలవరం ముప్పు

సమీక్ష అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో పదేళ్లపాటు పాలించిన



బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే తెలంగాణకు పోలవరం ముప్పు పొంచి ఉందని ఆరోపించారు. రాష్ట్ర విభజన అనంతరం అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలతో పాటు భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో పెద్దగా వరదలు లేకపోయినప్పటికీ భవిష్యత్‌లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణ స్థాయి కంటే 20 నుంచి 25 అడుగుల మేర బ్యాక్‌వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు గతంలోనే కేంద్ర జల సంఘం, ఇతర కేంద్ర సంస్థల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రాజెక్టు కారణంగా తెలంగాణలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని దాని ప్రభావాన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని తెలిపారు. పోలవరం ప్రభావంతో తెలంగాణకు ఏర్పడే వరద ముప్పు తీవ్రతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని కోరుతామని చెప్పారు. ఈ సమీక్షలో ఆలయ ఈవో దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్యకృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

- ఇచ్చోడ విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి
- వంటా వార్పుతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిరసన
- రైతులతో కలిసి ఉరి తాడుతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినూత్న నిరసన

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి9 వార్త న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ఇచ్చోడ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎదుట వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మోటర్లకు మీటర్లు పెడితే రైతులకు మిగిలేది ఉరే అంటూ రైతులతో కలిసి ఉరి తాళ్లతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు రైతులను కరెంట్ కోతలతో ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా



వ్యవహరిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.





ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

ఆదిలాబాద్ జిల్లా : సోనాల మండలం : సెప్టెంబర్:04 (డిడి9 వార్త న్యూస్)

వివేకానంద పాఠశాల,సోనాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది... జన్మాష్టమి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోపిక కృష్ణుల వేషధారణలు వేశారు.. ఈ వేషధారణలు చూడటానికి గ్రామ ప్రజలు,పోషకులు పాఠశాలకు వచ్చారు.. పాఠశాలలో పూజా కార్యక్రమం అనంతరం విద్యార్థులు నృత్యాలు, గీతాలు ఆలపించారు ,ఉట్టి పగలగొట్టే కార్యక్రమం లో గోపిక కృష్ణుల వేషధారణలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ పాల్గొన్నారు ... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచైతన్య...ఒరుగంటి ఇస్తారి,కోస్మెట్ శుద్ధోధన్,మునిగెల శ్రీధర్,ఉపాధ్యాయ బృందం ,విద్యార్థినీ విద్యార్థులు,గ్రామ ప్రజలు,పోషకులు పాల్గొన్నారు పాల్గొన్నారు...



గంజాయి మత్తు నుంచి మార్పు వైపు...

- 'నిన్నటి నేను' షార్ట్‌ఫిలిం చిత్రీకరణ ప్రారంభం

డిడి9 వార్త గుడిహత్నూర్ :

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసైన యువతను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడంతో పాటు, దుర్వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే ఇతివృత్తంతో రూపొందుతున్న 'నిన్నటి నేను' షార్ట్‌ఫిలిం చిత్రీకరణ శుక్రవారం ప్రారంభమైంది. ముహూర్తం షాట్ ను క్లాప్ కొట్టి ఎస్ ఐ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు నగేష్ కోలా మాట్లాడుతూ...ప్రస్తుత కాలంలో పలువురు యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువతను మత్తు నుంచి మార్పు వైపు నడిపించేలా సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో దాగి ఉన్న స్థానిక ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతోనూ ఈ షార్ట్‌ఫిలింను తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. మంచి సందేశాన్ని సమాజానికి అందించడంతో పాటు, స్థానిక కళాకారులకు వేదిక కల్పించడమే లక్ష్యమన్నారు. షూటింగ్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్,ప్రశాంత్ కొండా,బండారి రవీందర్, గనోజి శ్రీనివాస్, మహమూద్, మహేష్,జాదవ్ నవీన్, జునుగురు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కమిటి

ఆదిలాబాద్ జిల్లా : సోనాల మండలం : సెప్టెంబర్:04 (డిడి9 వార్త న్యూస్)

అదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో తేదీ 06/09/2026 నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సోనాల మండలంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది కావున మండలంలోని 9తెగల ఆదివాసి పటేల్ వ్యవస్థ ఉద్యోగస్థులు అలాగే ఆదివాసి యువత ఆదివాసీ మేధావులు ఆదివాసీ సర్పంచిలు రాజకీయ నాయకులు మండలం లోని ఆదివాసి గ్రామాల యువకులు ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వచ్చి పాల్గొనాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఆదివాసి పెద్దలు సార్ మేడి తొడసం లక్ష్మణ్ గంగాధర్ ఆత్రం, బండు పటేల్, భూమన్న, ఈస్రు రాయి సిడం మారుతీ జుగ్నక్,జాకు, మహేష్, తదితరులు పాల్గొన్నారు







ముష్టికుంట్ల గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- ముష్టికుంట్ల గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బోనకల్,సెప్టెంబర్ 4,(డిడీ9 వార్త):

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కృష్ణాష్టమి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'ఉట్టు కొట్టు' (ఉట్లోత్సవం) కార్యక్రమం కనులపండువగా సాగింది. ఈ ఉట్లోత్సవంలో ముష్టికుంట్ల గ్రామ యాదవ సోదరులు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహంగా పోటీ పడి ఉట్టిని కొట్టడంతో ఆలయ ప్రాంగణమంతా జై శ్రీకృష్ణ స్మరణలతో మార్మోగింది. గ్రామస్తులందరూ ఏకమై భక్తిభావంతో ఈ వేడుకను జరుపుకోవడం పట్ల పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణ పరమాత్ముని కృపకు పాత్రులయ్యారు.



ఆదివాసీ.. చలో ఐటీడీఏ వాల్ పోస్టర్ విడుదల

చర్ల, సెప్టెంబర్ 4(డిడి 9 వార్త)

చర్ల మండల కేంద్రంలోని తుడుం దెబ్బ కార్యాలయంలో శుక్రవారం చలో ఐటీడీఏ ఏటూరు నాగారం వాల్ పోస్టర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ విడుదల చేశారు. రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య నాయకత్వంలో ఎస్టీ జాబితా నుంచి లంబాడీ లను తీసేయాలని, 5 వ షెడ్యూల్డ్ ఏరియా ఆదివాసీ వనరులను ఆదివాసుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని ఈ నెల 7న ఆదివాసీ యువత అధిక సంఖ్యలో ముట్టడిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత వనరులు అయినటువంటి ఇసుక, బొగ్గు, కరెంట్, అడవి సంపద, గోదావరి నీళ్లను, దొంగతనంగా దోచుకుంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు, ఆదివాసులు అభివృద్ధి మీద చిత్తశుద్ధి ఉంటే 80 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఆదివాసీ సమాజాన్ని బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంచారని, భారత రాజ్యాంగ 5 వ షెడ్యూల్డ్ హక్కులను కూడా పాలకులు హరించారని విమర్శించారు. ప్రభుత్వాలు ఆదివాసులు కాళ్ళ దగ్గర సహజ సంపదను దోచుకోవడానికే పోటీ పడుతున్నాయని, పోటీలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలనన్నారు. గోదావరి నీళ్లు ఆదివాసీ ప్రాంత ప్రజలకు ఉపయోగపడకుండా సీతారామ ప్రాజెక్ట్, సీతమ్మ సాగర్, పోలవరం ప్రాజెక్టు పేరుతో మైదాన ప్రాంత గిరిజనేతరులకు దారాదత్తం చేస్తున్నారని, ఆదివాసులకు ఒక్కడికి నీళ్లిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ఆదివాసీ ప్రాంత ఇసుక హైదరాబాద్ పట్టణ ప్రాంతానికి పోనిదే తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం లేదనన్నారు.1/70 భూమి చట్టంపై గిరిజ నేతరులు సుప్రీంకోర్టులో కేసు వేస్తే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల తరపున ఇంప్లిట్ కౌంటర్ సమర్పించలేక పోవడం దురదృష్టకరమన్నారు.గోదావరి నీళ్లు,బొగ్గు, బొగ్గుతో తయారయ్యే కరెంటు, అటవీ టేకు సంపద, సారావంతమైన భూమి మావన్నారు. ఐటీసీ భద్రాచలం కర్మాగారంలో మా ఉద్యోగాల వాటా ఎంత? కేటీపీఎస్,బీటీపీఎస్ లో మా ఉద్యోగాలు ఎక్కడ? సింగరేణిలో ఉద్యోగాలు ఏమైపోయాయి ? సింగరేణి వార్షిక ఆదాయం లో ఆదివాసుల శాతం ఎక్కడ? తెలంగాణ వాడు ఆంధ్రా వాణ్ణి తరుమితే, ఆదివాసీ ప్రాంతంలో ఉన్న టుపంటి ఆదివాసీ వనరులను దోచుకునే వారిని పొలిమేరలు దాటే వరకు తరుముతామని గాటుగా ఆరోపించారు. మా వనరులు దోచుకునే ప్రభుత్వాలకు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సవాల్ విసురుతుందన్నారు. ఆదివాసులను అభివృద్ధి పరచడం చేత కాకపోతే గోదావరి పరివాహక ప్రాంతం ఐదో షెడ్యూల్ ఏరియా ఆదివాసీ ప్రాంతాన్ని కలిపి ప్రత్యేక ఆదివాసీ రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం చర్ల మండల తుడుం దెబ్బ నూతన మండల కమిటీ దాని అనుబంధ విద్యార్థి కమిటీ (ఏఎస్యూ)ని ఎన్నుకోవడం జరిగింది, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఇర్సా ప్రకాష్ దొర, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోరం భిక్షపతి, ఉపాధ్యక్షుడు తుర్రం ఆదినారాయణ, సోడి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం టౌన్ , సెప్టెంబరు 4 డీడీ9 వార్త

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామివారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.





ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా బి. గోవర్ధన్

ఆదిలాబాద్ జిల్లా : సోనాల మండలం : సెప్టెంబర్:04 (డిడి9 వార్త న్యూస్)

ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా బి. గోవర్ధన్ ఏకగ్రీవ ఎన్నిక సోనాల మండలానికి చెందిన బీడీ ప్యాకర్స్ మరియు బీడీ కమిషన్‌దారులు ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బి. గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న బి. గోవర్ధన్ జాతీయ స్థాయిలో కీలక బాధ్యత లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం బి. గోవర్ధన్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా : బోథ్ మండలం : సెప్టెంబర్:04 (డిడి9 వార్త న్యూస్)

మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపిక ,కృష్ణ వేషధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమంతో అలరించారు. విద్యార్థులు సాంస్కృతిక, కోలాటం కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ శ్రీకృష్ణాష్టమి విశిష్టతను , భగవద్గీత ను రోజు చదవడం వల్ల ధర్మబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడానికి, నైతిక విలువలను పెంపొందించడానికి, మన సంస్కృతి ,సాంప్రదాయాలను కాపాడడానికి శాశ్వతమైన మార్గదర్శిగా ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ,పోషకులు పాల్గొన్నారు.



వేదం స్కూల్ లో కన్నుల పండుగగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా
బోథ్ మండలం : (డిడి9 వార్త న్యూస్)

స్థానిక వేదం పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ శ్రీ కృష్ణుడి విగ్రహానికి పూజచేసి అనంతరం వేషధారణ చేసిన చిన్నారులతో ఉట్టి కొట్టె కార్యక్రమం జరిగింది, అనంతరం చిన్నారులకు ప్రసాదం పంచిపెట్టారు. విద్యార్థులు బాలకృష్ణుడు, గోపికల వేషధారణలో సాక్షాత్తు బృందావనాన్ని తలపించారు. అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాల గురించి ప్రసంగించారు , అందరి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన నృత్యాలు,గోపికల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "ఇలాంటి పండుగలు పిల్లల్లో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని, భక్తి భావాన్ని పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మారుతి మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04(డిడి9 వార్త):

బోధన్ పట్టణంలోని మారుతి మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. 2005 నుంచి నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిపారు. వేడుకల్లో భాగంగా చిన్నారులకు రాధాకృష్ణుల వేషధారణ పోటీలు నిర్వహించగా, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని అలరించారు. కార్యనిర్వహణాధికారి రాములు పర్యవేక్షణలో తిరంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మహేష్ విజేతలకు, పాల్గొన్న చిన్నారులకు మెమెంటోలు, ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ గుమ్మల అశోక్‌రెడ్డి, శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యుడు లక్ష్మణరావు పటేల్, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.







కుప్టి హైవే ను పరిశీలించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ జిల్లా : బోథ్ మండలం : సెప్టెంబర్:04 (డిడి9 వార్త న్యూస్)

హైవే రోడ్డు పనులపై స్పందించకపోతే హైవే దిగ్బంధం చేస్తా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్* నెరడిగొండ మండలంలోని కుప్టి హైవే (ఎన్ హెచ్ 44) ను శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలోనే పెద్ద రోడ్డు గా ఉన్న ఈ రోడ్డు కుప్టి వద్ద గుంతలు పడటం వాటిని ఎన్ని రోజులైనా పట్టించుకోకపోవడం సరికాదని హైవే అధికారుల పై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండిపడ్డారు. ప్రధాన జాతీయ రోడ్డుపై లక్షలాది వాహనాలు తిరిగే సందర్భంలో ఇలా బ్రిడ్జిపై సింగిల్ వే చేయడం రోడ్డు ప్రమాదాలకు గురి అని అన్నారు. ఇలా సింగిల్ వే తో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ప్రజల ప్రాణాల కంటే తనకు ఏది ఎక్కువకాదని, రానున్న అసెంబ్లీలో సైతం దీని గురించి ప్రస్తావిస్తానన్నారు. సమాధానం రాకపోయినా,అధికారులు పనులుపూర్తిచేయకపోయినా హైవే దిగ్బంధం చేస్తానని హెచ్చరించారు.

ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ విఫలం... వెంటనే రాజీనామా చేయాలి: ఆడే గజేందర్

బజార్‌హత్నూర్ 5 సెప్టెంబర్(డిడి9 వార్త న్యూస్):



బజార్ హత్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే. గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో కార్యకర్తలు అందరూ కలిసి బైక్ ర్యాలీ భారీగా నిర్వహించారు. ఈ సందర్భంలో బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల్లో అనిల్ జాదవ్ నీ ఊరిలోనే ఒక్క డబుల్ బెడ్రూం అయిన తెచ్చావా... ఇప్పుడు నీ ఊరులో నిర్మాణంలో ఉన్న ఇళ్ళు కెసిఆర్ ఇచ్చినాయ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినాయ చెప్పాలని ఎద్దేవా చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ యాదవ్ పాల్గొన్నారు

ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆడే. గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. అయితే ప్రధానప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ ప్రజల మధ్యకు రాకుండా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే బాధ్యతగా వ్యవహరించలేకపోతున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే. గజేందర్ విమర్శించారు. కేసీఆర్ వెంటనే ప్రధాన ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను బెదిరించే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.“కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అనిల్ జాదవ్.. మా కార్యకర్తలకు అండగా నేను ఎప్పుడూ ఉన్న అని ఆడే. గజేందర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్యాం.విఠల్,ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల. నర్సయ్య,మాజీ మండల అధ్యక్షుడు జెల్కే. పాండురంగ్,మండల ఉపాధ్యక్షుడు రాథోడ్.రమేష్,ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొమ్మెత.నర్సయ్య, మాజీ జడ్పీటీసీ మునేశ్వర్. నారాయణ,నాయకులు జంగుబాపు, శివుడు,అరే.పండు, డీసీసీ కార్యదర్శి దీసి. విజేందర్,గణేష్ జాదవ్,బత్తిని.కిషన్,కనిందే.మాధవ్,ప్రధాన కార్యదర్శి గొల్లనాగు. రమేష్,సమ.సురేష్ రెడ్డి, పోత రెడ్డి నారాయణ,సర్పంచ్లు రజాక్, కృష్ణ రెడ్డి,యువ నాయకులు సయ్యద్ సల్మాన్, శరత్,రాజు,సన్నీ,రవి తదితరులు పాల్గొన్నారు.

గుత్పా, అలీసాగర్ ఆయకట్టుకు సాగునీరు విడుదల

- **ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి చొరవ**
- **మంత్రి ఉత్తమ్‌తో మాట్లాడి అనుమతులు సాధించిన నేతలు**
- **83 వేల ఎకరాలకు సాగునీరు.. హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతులు**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04(డిడి9 వార్త) :




జిల్లాలోని గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డిల ప్రత్యేక చొరవతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా వరి పంట పొట్టదశలో ఉంది. ఈ సమయములో సాగునీరు అత్యంత కీలక కావడంతో ప్రజాప్రతినిధులు ఇద్దరూ శుక్రవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. నిజాంసాగర్ నుంచి గుత్పా, అలీసాగర్ లిఫ్ట్‌లకు నీటిని విడుదల చేసి, పంటలను కాపాడాలని కోరారు. ప్రతి 10 రోజులకు ఒకసారి విడతల వారీగా నీటిని అందించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. వెంటనే నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. దీనిద్వారా అలీసాగర్ కింద ఉన్న 48 వేల ఎకరాలు, గుత్పా కింద ఉన్న 35 వేల ఎకరాలు కలిపి మొత్తం 83 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఎండల తీవ్రత పెరుగుతున్న వేళ, పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం సకాలంలో స్పందించి నీటిని విడుదల చేయడం పట్ల జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయకట్టు చివరి పొలాలకు వరకూ నీరందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, సహకరించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బషీరాబాద్‌లో ప్లాస్టిక్ రహిత సంకల్పం

- **గ్రామ పంచాయతీకి 600 ప్లేట్లు, 300 స్టీల్ గ్లాసులు విరాళం**
- **పూర్వ విద్యార్థుల చొరవపై అధికారుల ప్రశంసలు**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04(డిడి9 వార్త) :



ప్లాస్టిక్ రహిత గ్రామం.. పరిశుభ్రమైన బషీరాబాద్ లక్ష్యంగా కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో వినూత్న కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలనే ఉద్దేశంతో బషీరాబాద్ 1993 94 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు గ్రామ పంచాయతీకి తమవంతు సహకారం అందించారు. పర్యావరణ పరిరక్షణ కోసం రూపుదిద్దుకున్న ఈ సంకల్పంలో భాగంగా సేకరించిన 600 స్టీల్ ప్లేట్లు, 300 స్టీల్ గ్లాసులను శుక్రవారం గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ సామగ్రిని కమ్మర్‌పల్లి ఎస్ఐ సీహెచ్. సతీష్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ జమున మహేష్‌కు బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామంలో జరిగే విందులు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్‌కు బదులుగా ఈ స్టీల్ సామగ్రిని వినియోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. సర్పంచ్ జమున మహేష్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం అందరి బాధ్యతని, ఎస్ఎస్సీ బ్యాచ్ సభ్యుల చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమేశ్వర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్‌గౌడ్, విడిసి అధ్యక్షుడు పృథ్వి, కోశాధికారి ఆనంద్, పూర్వ విద్యార్థుల బ్యాచ్ సభ్యులు ఏనుగు గంగారెడ్డి, బైకని ముకేష్, కె.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

డిడి9 వార్త గుడిహత్నూర్



మండలంలోని తోషంగ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, కీర్తనలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ఆకట్టుకున్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. “జై శ్రీకృష్ణ” నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెలక్కల రామన్న అప్కం స్వామి ఆవుల రమేష్ సామాల జగదీష్ అప్కం పోచ్చన్న సదానందం సామల రాజు భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



మురళీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా. బోత్ మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డిడి9 వార్త). సెప్టెంబర్ 4

తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో గల మురళి కృష్ణ ఆలయాన్ని. బోథ్ మాజీ ఎమ్మెల్యే. తెలంగాణ రక్షణ సేన పార్టీ. రాష్ట్ర పరిశీలకులు రాథోడ్ బాపురావు సందర్శించారు. మురళీకృష్ణ ఆలయ అర్చకులు. స్వాగతం పలికి. ప్రత్యేక పూజలు నిర్వహించి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం రాథోడ్ బాపురావు మాట్లాడుతూ. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో. ఉండాలని. స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక భావాలు. మరియు కార్యక్రమాలు. నిర్వహించడం ద్వారా. సమాజంలో శాంతి ఐక్యతకు బాధపడతాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి స్థానికులు చేస్తున్న కృషిని రాథోడ్ బాపూరావు అభినందించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి. స్థానికులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు కార్యకర్తలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు







కాంగ్రెస్ 1000 రోజుల పాలన దేశానికే ఆదర్శం

- **ప్రజా ప్రభుత్వంతోనే ఆదుకున్నం: వినయ్‌కుమార్‌రెడ్డి**
- **డిసిసి అధ్యక్షుడితో కలిసి నందిపేటలో వేడుకలు**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04(డిడి9 వార్త) :

గత పదేళ్ల బీఆర్ఎస్ అస్తవ్యస్త పాలనలో అప్పులమయమైన తెలంగాణను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే గట్టెక్కించిందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డితో కలిసి శుక్రవారం నందిపేట్ మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు కేవలం రాజకీయ ఉనికి కోసమే డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో ఇప్పటి వరకు 72 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీతో పాటు కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు అందించామని వివరించారు. ఊరూరా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే, గత ప్రభుత్వం హామీ ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఉనికి కోసమే విమర్శలు చేస్తున్నారని, దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తేల్చుకోవాలని సవాల్ విసిరారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలింపుపై మండిపాటు ఆర్మూర్ నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.200 కోట్లతో మంజూరు చేసిన ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తన స్వలాభం కోసమే తరలించారని ఆరోపించారు. తన భూముల రేట్లు పెంచుకునేందుకు పిప్రి నుంచి అంకాపూర్‌కు మార్చారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచుల ఫోరం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్‌లో కాంగ్రెస్ 1000 రోజుల పాలన సంబరాలు

కేక్ కట్ చేసిన పార్టీ నాయకులు

ప్రభుత్వ పథకాలకు ప్రజాదరణ: గంగాశంకర్

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04(డిడి9 వార్త):

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల పాలన పూర్తి చేసుకుందని కొనియాడారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఉచిత బియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. దళారీల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని, గత పాలకులకు భిన్నంగా ఇది నిజమైన 'ప్రజా ప్రభుత్వం'గా ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పట్టణాధ్యక్షుడు దాము, మున్సిపల్ కౌన్సిలర్ శరత్‌రెడ్డి, ఆదినారాయణ, మాజీ అధ్యక్షుడు బాషా, తలారి నవీన్‌కుమార్, అనిల్‌కుమార్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైంది

- **మళ్లీ కెసిఆర్ కెసిఆర్ ను సీఎం చేస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది**
- **తాండూరు మాజీ పైలెట్ రోహిత్ రెడ్డి**
- **తాండూర్‌లో పైలెట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళల సదస్సు**
- **శ్రీ భావిగి భద్రేశ్వర చౌక్‌లో పోటెత్తిన జనసందోహం.. రోడ్డుపైనే మహిళల వంటావార్పు**

తాండూరు, సెప్టెంబర్ 04(డీడీ9 వార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ బాధ్యతని, ప్రజలకు రావాల్సిన బాకీ ప్రతి పైసా చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం తాండూర్ పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర చౌక్ లో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి దాదాపు రెండు వేల మంది తరలిరావడంతో చౌక్ జనసంద్రంగా మారింది. మహిళలు రోడ్డు పైనే వంటావార్పు నిర్వహించి తమ నిరసనను తెలిపారు.

ఈ సందర్భంగా పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో వృద్ధులు, వికలాంగులు, మహిళలకు ఏం జరిగింది? వారికి ఇచ్చిన హామీల్లో ఏవి అమలయ్యాయి? ఏవి అమలు కాలేదు? ప్రజలకు ఎంత బాకీ పడ్డారు? అనే విషయాలను ప్రజల ముందే లెక్క చెప్పేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేశాం అన్నారు.

వృద్ధుల పెన్షన్ సమస్యలు, వికలాంగుల సంక్షేమం, ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై సదస్సులో ప్రధానంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని రోహిత్‌రెడ్డి అన్నారు.

సంక్షేమ పథకాలు ఎవరి దయాదాక్షిణ్యాలు కావు..

అవి ప్రజల హక్కులు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందాల్సిందే. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిందే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాటి అమలు పరిస్థితిని, వివిధ వర్గాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీని అంకెలతో సహా ప్రజలకు వివరించారు.

మాట ఇచ్చారు.. ఓట్లు అడిగారు.. అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు అదే మాటను ఎందుకు నిలబెట్టుకోవడం లేదు? ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని రోహిత్‌రెడ్డి ఆరోపించారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను ప్రజలు మర్చిపోలేదు. ఇప్పుడు ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ప్రజలు లెక్క అడుగుతున్నారు. హామీ ఇచ్చింది ఎవరు? ఓటు అడిగింది ఎవరు? ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది కూడా వాళ్లే అన్నారు. బాకీ తీర్చాకే ఓటు అడగలన్నారు. కనపడ్డ చోటే కాంగ్రెస్ నాయకులను గల్లాపట్టుకొని నిలదీయ్యాలని పిలుపునిచ్చారు.




సదస్సుకు హాజరైన వృద్ధులు, వికలాంగులు, మహిళలు తమ సమస్యలను నేరుగా వేదిక వద్ద నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను తెలుసుకున్న రోహిత్‌రెడ్డి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజల తరఫున నిరంతరం పోరాడుతామని భరోసా ఇచ్చారు.


ప్రజలు బాధపడుతుంటే చూస్తూ ఊరుకునే పార్టీ బీఆర్ఎస్ కాదు. రైతు అయినా, వృద్ధుడు అయినా, వికలాంగుడు అయినా, మహిళ అయినా.. మీ సమస్య మా సమస్యే. మీ హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం అని అన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, బాకీ పడిన ప్రయోజనాలను అందించాలని రోహిత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రజలకు పడ్డ బాకీ ప్రతి పైసా చెల్లించాల్సిందే. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడుతుంది. ఈ పోరాటం ఒక్కరోజుతో ముగిసేది కాదు.. ప్రజలకు న్యాయం జరిగే వరకు కొనసాగుతుంది అని స్పష్టం చేశారు.

అనంతరం మహిళలతో కలిసి వంటావార్పులో పాల్గొని, వారితో కలిసి భోజనం చేశారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు నవీనా సంతోష్ గౌడ్, రూపారుద్ర పాటిల్, సుప్రీతా కరుణాకర్, నాగలక్ష్మి, మహేశ్వరి, యోగానంద్, జావిద్, ఇర్షాద్, మహిళా నాయకులు శోభారాణి, శకుంతల, అనురాధ, సింధుజా, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, నాయకులు నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకటరెడ్డి, బషారత్, మంకల్ రాఘవేందర్, ఇర్ఫాన్, ఆసిఫ్ తదితరులున్నారు.





మండలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

నార్సింగి, (డీడీ9 వార్త) సెప్టెంబర్ 04

నార్సింగి మండల వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నార్సింగిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జన్మాష్టమి సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఉట్టి ఏర్పాటు చేసి చిన్నారులతో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు సంత దేవయ్య, కార్యదర్శి పోడెండ్ల లక్ష్మణ్ యాదవ్, సామాజిక సమస్త జిల్లా కన్వీనర్ అముద వెంకటేశం, పాఠశాల ప్రధానాచార్యులు తిమ్మిరిశెట్టి బాబా, ఆచార్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు మానవాళికి భగవద్గీత ద్వారా ధర్మం, కర్తవ్యబోధ, సత్యం, నీతి వంటి గొప్ప సందేశాలను అందించారని తెలిపారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.






భీంగల్‌లో 8న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

- **లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు**
- **ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04(డిడి9 వార్త) :

భీంగల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 8న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం స్థానిక సీఐ సత్యనారాయణగౌడ్, ఎస్సై తిరుపతికి శిబిర వివరాల ప్రతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. శిబిరంలో మహిళలకు మామోగ్రఫీ, పాప్‌స్మియర్, హెచ్‌పీవీ పరీక్షలతో పాటు పురుషులు, మహిళలకు ఛెస్ట్ ఎక్స్‌రే, బీపీ, షుగర్, ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు వివరించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి నివారించేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పురేందర్, పీఆర్‌వో పురస్తు బద్రి, ఉపాధ్యక్షుడు డాక్టర్ హన్మండ్లు, ప్రసాద్‌రావు, శేఖర్, భూక్యా లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



శ్రావణమాసం సందర్భంగా నగర భోజనం కార్యక్రమం గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనం.

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డి డి 9వార్త)

తలమడుగు మండలంలోని ఝరి షేక్‌గూడ గ్రామంలో. గ్రామస్తులంతా కలిసి నగర భోజన కార్యక్రమం నిర్వహించారు గ్రామస్తుడు పటేల్ జైతు మాట్లాడుతూ. ప్రతిఏటా శ్రావణమాసంలో గ్రామస్తులంతా కలిసి. పేద ధనిక అనే భేద భవన లేకుండా ప్రతి ఇంటికి కొంత డబ్బు జమ చేసుకొని. పిల్లలు పెద్దలు అందరం కలిసి సంతోషంతో ఆనందోత్సవాల మధ్య ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమం జరపడం వల్ల. గ్రామంలో ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా. మరియు.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో ఉంటామని తరాల నుండి వస్తున్న ఈ ఆచారాన్ని పాటించడం వల్ల సంస్కృతి సాంప్రదాయాలు. కనుమరుగైపోకుండా ఉంటాయని. ప్రతి గ్రామంలో సంస్కృతి సంప్రదాయాలు పాటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మహాజన్. పేందూర్ మాధవ్. దేవారి మేస్రం భుజంగరావు. సిడం మహేష్ టీచర్.జ్యోతిరామ్. దేవరావు. గోవిందు రావు. మరియు గ్రామస్తులు యువకులు మహిళలు పాల్గొన్నారు

గౌతమి పాఠశాలలో ఘనంగా వేడుకలు

డీడీ9 వార్త, మనోహరబాద్ :


మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో గల గౌతమి పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులను శ్రీ కృష్ణుని వేషధారణలతో అలంకరించి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్, ప్రిన్స్ పాల్ శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



10వ తరగతి విద్యార్థి అదృశ్యం.. ఎస్సై సృజన

నార్సింగి ప్రజా (డీడీ9 వార్త)

పదవ తరగతి విద్యార్థి కనిపించకుండా పోయిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం ఎస్సీ కాలనీ నార్సింగి గ్రామానికి చెందిన దెబ్బెట లక్ష్మీ తన భర్త నర్సింలు అనారోగ్యంతో బాధపడుతుండగా తన ముగ్గురు పిల్లలను ఇంటి వద్ద ఉంచి 1 సెప్టెంబర్ శనివారం చికిత్స కోసం రామాయంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి కు తీసుకుని వెళ్లారు. ఇదిలా ఉండగా చికిత్స అనంతరం శుక్రవారం ఇంటిగి తిరిగి వచ్చిన అనంతరం తన కొడుకు దెబ్బెట జస్వంత్ (14) 2 సెప్టెంబర్ ఆదివారం ఉదయం 11 గం బయటకు వెళ్ళి తిరిగి రాలేదన్న విషయాన్ని కూతురు ద్వారా తెలుసుకున్నారు. అతని ఆచూకీ కోసం బంధు మిత్రుల వద్ద చుట్టూ పక్కల వెతకగా ఆచూకీ లభించలేదు. గతంలో కూడా ఒక సారి జస్వంత్ ఎవ్వరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోగా మాచారంలో ఉండే తన అమ్మమ్మ వద్ద దొరికాడు. జస్వంత్ ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెల్ల చెక్స్ చొక్కా, తెల్ల రంగు ప్యాంటు వేసుకుని ఉన్నాడని, అతని ఎత్తు 5'6", చామన ఛాయ, కోల ముఖం తో ఉంటాడని తెలిపారు. జస్వంత్ ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు గానీ, నార్సింగి పోలీస్ స్టేషన్‌కు 8712657895, 8712657938 నంబరు పై తెలుపాలని కోరారు. జస్వంత్ తల్లి ఫిర్యాదు మేరకు ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.



ఈ నెల 22న టీమిండియా, జపాన్ క్రికెట్ మ్యాచ్..

- భారత్-జపాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక టీ20 మ్యాచ్
- సెప్టెంబర్ 22న జపాన్‌లోని సానో అంతర్జాతీయ మైదానంలో ఈ మ్యాచ్ నిర్వహణ
- 'స్పోర్ట్ 75' ఒప్పందంలో భాగంగా ఈ క్రికెట్ పోటీ ఏర్పాటు
- ప్రపంచ ఛాంపియన్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం చారిత్రకమని జపాన్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడి
- ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనున్న భారత జట్టుతో పాటు ముగ్గురు నెట్ బౌలర్లు



డీడీ9 వార్త :

భారత్, జపాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొని 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ మైత్రిని మరింత బలోపేతం చేసే దిశగా ఒక చారిత్రక క్రికెట్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. భారత్, జపాన్ దేశాల పురుషుల జట్ల మధ్య ఈ నెలలో ఒక ప్రత్యేక టీ20 అంతర్జాతీయ మ్యాచ్ జరగనుంది. 'సుజుకి కప్' పేరుతో జరగనున్న ఈ మ్యాచ్‌కు సెప్టెంబర్ 22న జపాన్‌లోని టోచిగి ప్రిఫెక్చర్‌లో ఉన్న సానో అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

భారత ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనే తకైచి మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన 'స్పోర్ట్ 75' ఒప్పందంలో భాగంగా ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. ఇరు దేశాల మధ్య క్రీడా సంబంధాలను, సాంస్కృతిక సహకారాన్ని ప్రోత్సహించడమే ఈ ఒప్పందం యొక్క ప్రధాన లక్ష్యం.

ఈ చారిత్రక మ్యాచ్‌పై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి దేవజిత్ సైకియా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చారిత్రక ఘట్టంలో భాగం కావడం బీసీసీఐకి ఎంతో ఆనందంగా ఉంది. ఇది క్రికెట్‌కు చాలా ముఖ్యమైన క్షణం. భారత జట్టును జపాన్‌కు తీసుకెళ్లడం ద్వారా తూర్పు ఆసియాలో ఈ క్రీడను విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేసే అవకాశం లభిస్తుంది" అని ఆయన తెలిపారు. భారత్‌జపాన్ మధ్య బలమైన స్నేహ బంధం ఉందని, ఈ వేడుకల్లో క్రికెట్‌ను భాగం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సంప్రదాయ దేశాలు దాటి ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించే బాధ్యత తమపై ఉందని, ఈ దిశగా జపాన్ క్రికెట్ అసోసియేషన్ (జేసీఏ)తో కలిసి పని చేస్తామని సైకియా వివరించారు.

మరోవైపు, జపాన్ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నవోకి మియాజీ మాట్లాడుతూ, "ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్లను జపాన్‌లో మా సొంత గడ్డపైకి ఆహ్వానించడం మా అసోసియేషన్‌కు ఒక చారిత్రక ఘట్టం. ఈ లక్ష్య సాధనకు సహకరించిన బీసీసీఐకి ధన్యవాదాలు" అని అన్నారు. భారత క్రికెట్ అభిమానుల ఉత్సాహానికి స్వాగతం పలుకుతున్నామని, స్థానిక జపనీయులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చి తమ జట్టును ప్రోత్సహించాలని కోరారు.

ఈ మ్యాచ్‌కు అభిమానుల తాకిడి అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్న నిర్వాహకులు, సానో మైదానం సామర్థ్యాన్ని 500 నుంచి 2,000కు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే అధికారిక సోషల్ మీడియా ఛానెళ్లలో టికెట్ల అమ్మకాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 24 నుంచి జపాన్‌లో ప్రారంభం కానున్న ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు భారత క్రికెట్ జట్టు అక్కడికి వెళుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు.

ఆసియా క్రీడల కోసం భారత జట్టుతో పాటు నెట్ బౌలర్లుగా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ విక్కీ ఓస్త్వాల్, పేసర్లు రసిఖ్ సలామ్, కార్తీక్ త్యాగి కూడా జపాన్‌కు వెళ్లనున్నారు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధిపతి వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో ఉన్న ఈ ముగ్గురు యువ బౌలర్లకు ఇది మంచి అవకాశమని, వారి పాస్‌పోర్ట్, వీసా ప్రక్రియలు కొనసాగుతున్నాయని బీసీసీఐ వర్గాలు తెలిపినట్లు ఐఏఎన్ఎస్ తన కథనంలో పేర్కొంది.

రికార్డుల కంటే అదే ముఖ్యం.. స్మృతి మంధాన మనసులో మాట ఇదే!

- 64 బంతుల్లో 124 పరుగులతో చెలరేగిన మంధాన
- మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగుల రికార్డు
- మిథాలీ రాజ్ 10,868 పరుగుల రికార్డు బ్రేక్
- మహిళల టీ20 ఆసియా కప్‌లో అత్యధిక స్కోరు నమోదు
- అంతర్జాతీయ క్రికెట్‌లో 18 సెంచరీలతో కొత్త రికార్డు



డీడీ9 వార్త :

రికార్డులు, పరుగులు తన విజయానికి కొలమానం కాదని భారత మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన తెలిపింది. తనను చూసి కనీసం 10 శాతం మంది అమ్మాయిలైనా బ్యాట్, బంతి పట్టుకుని క్రికెట్ ఆడటం మొదలుపెడితే.. అదే తనకు గొప్ప గర్వకారణమని చెప్పింది.

హాంకాంగ్ చైనాతో గురువారం జరిగిన మహిళల టీ20 ఆసియా కప్ మ్యాచ్‌లో మంధాన సంచలన ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. కేవలం 64 బంతుల్లో 124 పరుగులు చేసింది. ఇందులో 14 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. ఈ ప్రదర్శనతో మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచింది. మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పేరిట ఉన్న 10,868 పరుగుల రికార్డును అధిగమించింది.

"నా రికార్డుల గురించి ఎప్పుడూ ఎక్కువగా ఆలోచించలేదు. భారత్ కోసం ఎన్ని మ్యాచ్‌లు గెలిపించామన్నదే ముఖ్యం. నా వల్ల కనీసం 10 శాతం మంది అమ్మాయిలైనా క్రికెట్ ఆడటం మొదలుపెడితే.. దాన్ని చూసి ఎప్పటికీ గర్వపడతా" అని మంధాన చెప్పింది.

తాను చిన్నప్పటి నుంచి మిథాలీ రాజ్‌ను అభిమానించానని ఆమె గుర్తుచేసుకున్నారు. "మిథాలీ దీదీని చూస్తూ పెరిగాను. ఆమె అందరికీ స్ఫూర్తి. ఒకరోజు ఆమె రికార్డును దాటుతానని కలలో కూడా అనుకోలేదు" అని చెప్పారు.

ఇక తన ఆటలో ఇంకా మెరుగుపడాల్సింది చాలా ఉందని మంధాన అన్నారు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టే సామర్థ్యాన్ని పెంచుకునేందుకు నిరంతరం సాధన చేస్తున్నట్లు తెలిపారు.

హాంకాంగ్‌పై మంధాన ఇన్నింగ్స్ మహిళల టీ20 ఆసియా కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నిలిచింది. అంతేకాదు.. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో 18 సెంచరీలు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. భారత్ 193/5 స్కోరు చేయగా.. హాంకాంగ్ 56 పరుగులకే ఆలౌటైంది. దీంతో భారత్ 137 పరుగుల భారీ విజయం సాధించింది.

క్రికెట్‌లో వయసు గోల్‌మాల్.. భారత అండర్19 జట్టుకు ఎంపికైన కొద్దివారాలకే యువ స్పిన్నర్‌పై రెండేళ్ల నిషేధం!

- వయసు తారుమారు ఆరోపణలతో యువ క్రికెటర్ రోహిత్ యాదవ్‌పై రెండేళ్ల నిషేధం
- భారత అండర్-19 జట్టుకు ఎంపికైన కొద్దివారాలకే వేటు వేసిన బీసీసీఐ
- రోహిత్‌తో పాటు మరో 62 మంది ఆటగాళ్లపై బెంగాల్ క్రికెట్ బోర్డు చర్యలు
- ఈ జాబితాలో అండర్-19 ప్రపంచకప్ విజేత రవి కుమార్ పేరు కూడా
- ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల్లో తేడాలు బయటపడటంతో ఈ నిర్ణయం

భారత క్రికెట్‌లో వయసు తారుమారు వ్యవహారం మరోసారి తీవ్ర కలకలం రేపింది. ఆస్ట్రేలియాతో జరగబోయే సిరీస్ కోసం భారత అండర్19 జట్టుకు ఎంపికైన కొద్ది వారాలకే, బెంగాల్ లెగ్ స్పిన్నర్ రోహిత్ యాదవ్‌పై బీసీసీఐ రెండేళ్ల నిషేధం విధించింది. వయసును తప్పుగా చూపించాడన్న ఆరోపణలతో ఈ కఠిన చర్యలు తీసుకుంది.

వాస్తవానికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ యాదవ్, బెంగాల్ తరఫున ఆడుతున్నాడు. గత జులైలో శ్రీలంక పర్యటనకు వెళ్లిన భారత అండర్19 జట్టులోనూ సభ్యుడిగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అద్భుతంగా రాణించి ఆరు వికెట్లు పడగొట్టి, ఫైనల్ టెస్టులో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ నెలలోనే ఆస్ట్రేలియా అండర్19 జట్టుతో రాజ్‌కోట్, అహ్మదాబాద్‌లలో జరగనున్న వన్డే, మల్టీడే మ్యాచ్‌లకూ ఎంపికయ్యాడు. అయితే, శ్రీలంక పర్యటనలోనే అతని ధ్రువపత్రాల పరిశీలన సందర్భంగా వయసులో తేడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

విచారణలో రోహిత్ యాదవ్‌కు 2007, 2009, 2010 సంవత్సరాలతో మూడు వేర్వేరు జనన ధ్రువీకరణ పత్రాలు ఉన్నట్లు తేలింది. దీనికి తోడు అతని ఆధార్ రికార్డులోనూ తీవ్ర వ్యత్యాసాలు కనిపించాయి. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (సీఏబీ)లో నమోదు చేసుకున్నప్పుడు అతని పుట్టిన సంవత్సరం 2007గా ఉంది. ఆ తర్వాత 2017, 2020లో చేసిన అప్‌డేట్స్‌లో 2006గా మారి, మళ్లీ 2021లో 2009గా మార్పు చెందినట్లు గుర్తించారు. ఈ తేడాల కారణంగానే, సీఏబీ అతడిని తమ జూనియర్ జట్లకు దూరంగా ఉంచి, విషయాన్ని బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లింది. తాజాగా బీసీసీఐ రెండేళ్ల పాటు దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనకుండా రోహిత్‌పై నిషేధం విధిస్తూ అన్ని రాష్ట్రాల క్రికెట్ సంఘాలకు సమాచారం ఇచ్చింది.

62 మంది క్రికెటర్లపై సీఏబీ కఠిన చర్యలు

రోహిత్ యాదవ్ ఉదంతం ఒక్కటే కాదు.. వయసు, ధ్రువపత్రాల విషయంలో అవకతవకలకు పాల్పడిన మొత్తం 62 మంది ఆటగాళ్లపై సీఏబీ కొరడా ఝుళిపించింది. 202627, 202728 సీజన్లలో ఏ టోర్నమెంట్‌లోనూ రిజిస్ట్రేషన్ లేదా బదిలీకి అనర్హులుగా ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాను తమ అధికారిక వెబ్‌సైట్‌లోనూ ఉంచింది.

ఈ జాబితాలో 2022 అండర్19 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో కీలక సభ్యుడైన రవి కుమార్, ఫస్ట్‌క్లాస్, లిస్ట్‌ఏ మ్యాచ్‌లు ఆడిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ విశాల్ భట్టి వంటి ప్రముఖ ఆటగాళ్ల పేర్లు కూడా ఉండటం గమనార్హం. రవి కుమార్ విషయంలో ఏకంగా 45 నెలల వయసు తేడా ఉన్నట్లు సీఏబీ రికార్డులు చెబుతున్నాయి.



టీ20 క్రికెట్‌లో తెలుగు తేజం శ్రీ చరణి అరుదైన ఫీట్!

- మహిళల ఆసియా కప్ 2026లో హాంకాంగ్‌పై భారత్ ఘన విజయం
- 137 పరుగుల భారీ తేడాతో గెలిచిన భారత మహిళల జట్టు
- బౌలింగ్‌లో రెండు వికెట్లతో సత్తాచాటిన శ్రీ చరణి
- ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా రికార్డ్
- 2024లో దీప్తి శర్మ నెలకొల్పిన రికార్డును అధిగమించిన చరణి

డీడీ9 వార్త :

దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు తన జోరును కొనసాగిస్తోంది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణులు అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా యువ బౌలర్, తెలుగు తేజం శ్రీ చరణి తన అద్భుతమైన బౌలింగ్‌తో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 193 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 194 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ముఖ్యంగా శ్రీ చరణి తన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో హాంకాంగ్ పతనాన్ని శాసించడంలో కీలక పాత్ర పోషించింది.

ఈ మ్యాచ్‌లో కేవలం 3.2 ఓవర్లు బౌలింగ్ చేసిన శ్రీ చరణి, 16 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టింది. ఈ ప్రదర్శనతో ఆమె ఒకే క్యాలెండర్ ఇయర్‌లో భారత మహిళల జట్టు తరఫున అత్యధిక టీ20 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో చరణి ఇప్పటివరకు మొత్తం 31 వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో 2024లో 30 వికెట్లు తీసిన దీప్తి శర్మ రికార్డును ఆమె అధిగమించింది.

ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ పూనమ్ యాదవ్ అగ్రస్థానంలో ఉంది. ఆమె 2018లో 35 వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పింది. చరణి ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, ఈ ఏడాది ముగిసేలోపు పూనమ్ యాదవ్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్లు:

35 పూనమ్ యాదవ్ (2018)
31* శ్రీ చరణి (2026)
30 దీప్తి శర్మ (2024)
29 దీప్తి శర్మ (2022)
29 రాధా యాదవ్ (2024)

దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సిరాజ్, పడిక్కల్.. సౌత్ జోన్ జట్టులో చోటు!

- సెప్టెంబర్ 6న ఈస్ట్‌తో ఫైనల్
- శ్రీలంకపై పడిక్కల్ 328 పరుగులు
- రెండు సెంచరీలతో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్
- శ్రీలంక సిరీస్‌లో సిరాజ్ 4 వికెట్లు
- తిలక్ వర్మ ఫైనల్ ఆడేందుకు ఆసక్తి



డీడీ9 వార్త :

దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరుకు భారత స్టార్ క్రికెటర్లు మహ్మద్ సిరాజ్, దేవదత్ పడిక్కల్ సిద్ధమయ్యారు. సెప్టెంబర్ 6 నుంచి ఈస్ట్ జోన్‌తో జరగనున్న ఫైనల్ కోసం సౌత్ జోన్ జట్టులో వీరిద్దరికీ చోటు దక్కింది. ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లోనూ ఇద్దరూ భారత్ తరఫున ఆడారు. ఈ సిరీస్‌ను భారత్ 10తో గెలుచుకుంది.

శ్రీలంక సిరీస్‌లో పడిక్కల్ అద్భుతంగా రాణించాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 328 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. మరోవైపు సిరాజ్ రెండు టెస్టుల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. అయితే దులీప్ ట్రోఫీ ఫైనల్ కోసం వీరిద్దరూ సౌత్ జోన్ జట్టులో ఎవరిని భర్తీ చేస్తారన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు.

టీ20 జట్టులో రెగ్యులర్‌గా ఉంటున్న వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా ఫైనల్‌లో ఆడే అవకాశం ఉందని సమాచారం. సెప్టెంబర్ 10న దులీప్ ట్రోఫీ ఫైనల్ ముగియనుండగా.. సెప్టెంబర్ 13 నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. అయినా ఫైనల్‌లో ఆడేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తిలక్ ఇప్పటికే చెప్పాడు. నార్త్ జోన్‌తో సెమీఫైనల్లో తిలక్ తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులతో ఆకట్టుకున్నాడు. సౌత్ జోన్ సెమీఫైనల్లో నార్త్‌ను 181 పరుగుల ఛేదనలో ఓడించింది.

మరోవైపు ఈస్ట్ జోన్ 159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్ జోన్‌ను ఫైనల్ రేసు నుంచి తప్పించింది. ఇషాన్, సూర్యవంశీ ఆడకపోతే ఈస్ట్ జోన్ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాల్సి ఉంటుంది. బెంగాల్‌కు చాలాకాలంగా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అభిమన్యు ఈశ్వరన్‌కు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతున్న 'ప్రేమలు' బ్యూటీ..



'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారి అన్ని ఇండస్ట్రీల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది యంగ్ బ్యూటీ మమితా బైజు. ఈ మలయాళ ముద్దుగుమ్మ తన క్యూట్ లుక్స్, యాక్టింగ్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది. ఆ తర్వాత తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకోవడమే కాకుండా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటూ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతోంది. ఇటీవల ఈ అమ్మడు నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్, జన నాయగన్, బెత్లెహెం కుటుంబ యూనిట్ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించి సరికొత్త రికార్డులు సృష్టించాయి. ఇలా వరుస విజయాలతో తమిళంలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న మమిత, తెలుగు సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి.

అదీ కూడా తన మొదటి తెలుగు సినిమాలోనే ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుందనే వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'వారణాసి' షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు.. తన తదుపరి అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో మమితను హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నట్లు టాక్. ఒకవేళ ఇదే నిజమైతే మమితా బైజు కెరీర్‌కి తెలుగులో ఇది ఊహించని బిగ్ ఆఫర్ అని చెప్పవచ్చు. సూపర్ స్టార్ పక్కన నటిస్తే టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా స్థిరపడటం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ క్రేజీ కాంబినేషన్ న్యూస్ విన్న మహేష్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ మాత్రం ఎగ్జైట్‌మెంట్‌తో ఈ కాంబో ఓకే అయితే బాగుండు అని కోరుకుంటున్నారు.

సోమరిపోతుల కోసం మాత్రమే ఓటీటీ..



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం 'ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్'. ఆదిత్య హాసన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో సీనియర్ నటుడు శివాజీ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ సెప్టెంబర్ 11న రిలీజ్‌కు రాబోతున్నది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌లో వేగం పెంచారు మేకర్స్. ఈ సందర్భంగా నటుడు శివాజీ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. 'ఓటీటీలు సోమరిపోతుల కోసం మాత్రమే. నేను నటించిన సూపర్‌హిట్ వెబ్ సిరీస్ '90s ఎ మిడిల్ క్లాస్ బయోపిక్' కనుక థియేటర్లలో విడుదలై ఉంటే సునాయాసంగా రూ. 100 కోట్ల గ్రాస్ వసూలు చేసేది' అంటూ ఆయన చేసిన కామెంట్స్ ప్రజెంట్ కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. అయితే.. థియేటర్‌లో సినిమా చూసే అనుభూతి వేరని, ఇంట్లో కూర్చుని ఓటీటీల్లో చూసే అలవాటు ప్రేక్షకులను బద్ధకస్తులుగా మారుస్తోందనే అర్థంలో ఆయన ఈ కామెంట్స్ చేయగా.. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

'థియేటర్ వ్యవస్థను బతికించుకోవడానికి, సినిమా అసలైన మజాను వెండితెరపైనే ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఆయన అలా మాట్లాడారు' అని కొందరు సమర్థిస్తుంటే.. 'ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్, పెరిగిన థియేటర్ టికెట్ ధరల నేపథ్యంలో ఫ్యామిలీతో కలిసి ఇంట్లోనే ప్రశాంతంగా వినోదాన్ని పొందే వెసులు బాటు ఓటీటీ ఇస్తుండగా, ప్రేక్షకులను అలా అనడం సరికాదు' అంటూ మరికొందరు విమర్శిస్తున్నారు. కాగా.. శివాజీ నటించిన '90s ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్ సిరీస్ ఓటీటీలోనే (ఈటీవీ విన్) బ్లాక్‌బస్టర్ హిట్ సాధించి ఆయనకు సెకండ్ ఇన్నింగ్స్‌లో భారీ క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆ సిరీస్ తర్వాత శివాజీకి సినిమాల్లో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వస్తున్నాయి. ఆ సిరీస్ థియేటర్లలో విడుదలయ్యుంటే 100 కోట్లు వసూలు చేసేదంటూ కూడా ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

కొత్త చిత్రానికి సిద్ధం



దక్షిణాదిలోని నాలుగు చిత్ర పరిశ్రమల్లోనూ సీనియర్ కథానాయకుల జోరు కొనసాగుతోంది. యువతరం హీరోలకు దీటుగా సినిమాలు చేస్తున్నారు. కమల్‌హాసన్ ఒకవైపు తన స్నేహితుడు రజనీకాంత్ కథానాయకుడిగా 'ధర్మన్' సినిమాని నిర్మిస్తూనే, మరోవైపు తాను కథానాయకుడిగా సినిమా చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఎస్. యు.అరుణ్‌కుమార్ దర్శకత్వంలో ఆయన కొత్త సినిమా రూపొందబోతోంది. అందుకు సంబంధించిన లుక్ టెస్ట్ కూడా పూర్తయింది. ఆ లుక్‌తో కూడిన చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆర్. మహేంద్రన్‌తో కలిసి కమల్‌హాసన్ నిర్మించనున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. పక్కా యాక్షన్ కథతో సినిమా తెరకెక్కనున్నట్లు సమాచారం. దర్శకుడు అరుణ్‌కుమార్ ఇదివరకు విజయ్ సేతుపతి కథానాయకుడిగా 'సేతుపతి', సిద్ధార్థ్ కథానాయకుడిగా 'చిన్నా', విక్రమ్ కథానాయకుడిగా 'వీర ధీర శూరన్ 2' చిత్రాల్ని తెరకెక్కించి విజయాల్ని అందుకున్నారు. కమల్ - అరుణ్ కలయికపై మంచి అంచనాలు ఉన్నాయి.



బరామోజీ ఫిల్మ్‌సిటీలో 'డేవిడ్ రెడ్డి' భారీ పోరు



మంచు మనోజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'డేవిడ్ రెడ్డి'. హనుమా రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నారు. 1897, 1920ల మధ్య బ్రిటిష్ కాలం నాటి నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. మారియా ర్యాబోషాప్కా కథానాయిక. సముద్రఖని, రమ్యకృష్ణ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం దసరాకి రానుంది. ప్రస్తుతం ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. 45రోజులుగా సాగుతోన్న ఈ షెడ్యూల్‌లో ప్రస్తుతం భారీ స్థాయిలో జైలు నేపథ్యంలో వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. కథతో కీలకమైన ఈ జైలు ఎపిసోడ్‌ను భారీ సెటప్‌తో, ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్‌తో తెరకెక్కిస్తున్నట్లు చిత్రవర్గాలు వెల్లడించాయి.

''ఈ సినిమాలో మనోజ్, సముద్రఖని మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకి థ్రిల్ పంచేలా ఉంటాయి. ఈ చిత్రంతో అఖిల్ అనే కొత్త నటుణ్ని ప్రతినాయకుడిగా పరిచయం చేస్తున్నాం. ఇందులో రమ్యకృష్ణ, మనోజ్‌ల నేపథ్యంలో వచ్చే సీన్లు హృదయాలను హత్తుకుంటాయి. ఈ కథలో డేవిడ్ రెడ్డి పాత్రకు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులతో ఉన్న సంబంధాన్ని సరికొత్త కోణంలో చూపించబోతున్నాం. ప్రత్యేకంగా రూపొందించిన వార్ డాగ్ బైక్ కూడా ఈ సినిమాకి మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. బ్రిటిష్ కాలం నాటి ప్రపంచాన్ని మరింత సహజంగా, భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి వీఎఫ్ఎక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామ''ని తెలిపాయి. మరోవైపు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తూనే.. నిర్మాణానంతర పనుల్ని కూడా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపింది చిత్రబృందం.

బతికితే చాలనుకున్నా.. ఇంకోసారి ఇలాంటి సినిమా చేయను

టాలీవుడ్ హీరో సుహాస్, తమిళ నటుడు సూరి ప్రధాన పాత్రల్లో నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా చిత్రం 'మండాడి' (Mandaadi). సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు సుహాస్. ఈ సినిమా క్లైమాక్స్‌లో చేసిన రిస్క్ గురించి తాజాగా వెల్లడించారు.

"సముద్రంలో షూటింగ్ చేసేటప్పుడు చాలా భయపడ్డాను. ఆ సమయంలో జీవితమంటే ఏంటో తెలిసింది. షూటింగ్ అయిపోయాక సముద్రానికి దండం పెట్టాను. బతికించినందుకు థాంక్స్ అంటూ బయటకు వచ్చాను. నాకే కాదు.. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ ఇలానే అనిపించింది. మూడునాలుగుసార్లు బతికిపోయాం అనుకున్న సందర్భాలూ ఎదురయ్యాయి. కెమెరామెన్‌లు సముద్రంలో పడిపోయారు. బోట్లు తిరగపడే సందర్భాలు వచ్చాయి. మేం నీళ్లలో పడ్డాం. నేను ఇప్పటివరకూ చేసిన సినిమాల్లో ఇదే అత్యంత రిస్క్ చేసిన చిత్రం (Suhas Terrific Experience). మరోసారి ఇంత రిస్క్ ఉన్న సినిమా చేయను. ఎందుకంటే అన్నిటికంటే జీవితం ముఖ్యం కదా!"


"ఈ కథ బాగుంది. అందుకే మొండిగా ముందుకు పోయాం. నిర్మాతలు ఏ విషయంలోనూ రాజీ పడకుండా తీశారు. వాళ్లు మనపై నమ్మకంతో చేస్తున్నప్పుడు మనం కూడా అలానే ప్రాణం పెట్టి చేయాలి. 45 రోజులు సముద్రంలోనే క్లైమాక్స్ మొత్తం షూట్ చేశాం. ఈ షెడ్యూల్ తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. ముఖ్యంగా చాలా విషయాల్లో భయం పోయింది. నా జీవితంలో అది ఒక కొత్త అనుభవం. సముద్రంలో సిగ్నల్ ఉండదు. ఫోన్‌లు పనిచేయవు. విరామం సమయంలో బోట్‌లో ఉన్న వాళ్లతో మాట్లాడుతూ గడిపేశా" అని సుహాస్ చెప్పారు. ఇక తన సహ నటుడు సూరి గురించి మాట్లాడుతూ.. ఆయన చాలా త్వరగా కలిసిపోతారని.. సెట్స్‌లోనూ సరదాగా నవ్వించేవాడని తెలిపారు. అందరితోనూ అలానే ఉంటాడని చెప్పారు.

సంక్రాంతి రేసు నుంచి 'కాకా' ఔట్?



మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ 'కాకా'. గతంలో వీరి కలయికలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' ఇండస్ట్రీ హిట్ కొట్టడంతో, ఈ చిత్రంపై మెగా ఫ్యాన్స్‌లోనే కాకుండా, సినీ ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవల విడుదలైన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రావడమే కాకుండా, చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ విడుదల తేదీ మారబోతోందంటూ సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. 2027 సంక్రాంతి పండుగ రేసులో ఇప్పటికే పలువురు స్టార్ హీరోల సినిమాలు క్యూలో ఉండటంతో థియేటర్ల లభ్యత కష్టంగా మారే అవకాశముందని భావించిన మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బాక్సాఫీస్ వద్ద సోలోగా వచ్చి దండయాత్ర చేయడమే సరైన మార్గమని చిత్ర యూనిట్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందుకే 'కాకా'ను సంక్రాంతి బరి నుంచి తప్పించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సమ్మర్ సీజన్‌కు పోస్ట్‌పోన్ చేస్తే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించవచ్చని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారట. వేసవి సెలవుల అడ్వాంటేజ్ తో పాటు భారీగా థియేటర్లు దొరకడం వల్ల చిత్రానికి తిరుగులేని హిట్ లభిస్తుందని భావిస్తున్నారట. ప్రస్తుతం ఈ వాయిదా వార్తలపై చిత్ర బృందం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోయినా.. మెగా అభిమానులు మాత్రం అయోమయంలో పడిపోయారు.

తొలిసారి అలాంటి కథలో!



'ఇరుముడి' విజయం తో ఫుల్ జోష్‌లో ఉన్నారు రవితేజ. ఇప్పుడీ ఊపులోనే కొత్తగా రెండు సినిమాలకు సంతకాలు చేసేశారు. వాటిలో ఒకటి వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రూపొందనున్న సంగతి తెలిసిందే. 'సరిపోదా శనివారం' విజయం తర్వాత వివేక్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. దీనికోసం రవితేజ తొలిసారి మునుపెన్నడూ స్పృశించని కథలో భాగమవుతున్నట్లు తెలిసింది. ఇది హారర్, కామెడీ అంశాల మేళవింపుగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్లో ఉంది. రవితేజ హసిత్ గోలిల ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్తుంది. దీన్ని లక్ష్మణ్, శ్రీని సంయుక్తంగా నిర్మించనున్నారు.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.